జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 150 విశాఖపట్నం శుక్రవారం 26 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

# బాపట్ల బరిలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు



- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ పోటీ....
- బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం...
- ప్రతీ కుటుంబాన్ని లక్షలాదికారులుగా తీర్చిదిద్దుతాం.....
- పుట్టిన ప్రతీ బిడ్డ పేరుపై లక్ష ఫిక్స్ డిపాజిట్ చేస్తాం...
- అణగారిన వర్గాలకు అధికారం దక్కేలా చేయటానికి వస్తున్నాం...
- **ఆల్ తెలుగు ప్రజా పార్టీ బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు కాగిత వరప్రసాద్ రావు...**

బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి):బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా,ప్రతీ కుటుంబాన్ని లక్షలాదికారులుగా తీర్చిదిద్దే సంకల్పంతో, పుట్టిన ప్రతీ బిడ్డ పేరుపై లక్ష ఫిక్స్ డిపాజిట్ చేస్తామని,అణగారిన వర్గాలకు అధికారం దక్కేలా చేయటానికి ఆల్ తెలుగు ప్రజాపార్టీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలో పోటీ చేస్తారని,ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ కటికల శివ భాగ్య రావు రాబోవు శాసన సభ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బాపట్ల నియోజకవర్గము నుండి పోటీ చేయబోతున్నారని, ఏటిపి పార్టీ బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు కాగిత వరప్రసాద్ రావు తెలిపారు. గురువారం బాపట్ల ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రత్యేక అతిథిగా డాక్టర్ కటికల శివ భాగ్య రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో 173 అసెంబ్లి స్థానాలు, అన్ని ఎంపి స్థానాలలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ పోటీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కాగిత వరప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కార్యకర్తలు, ప్రజలు, ప్రతి ఒక్కరు కటికల శివ భాగ్యారావు గెలుపు కోసం శ్రమించి, విజయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ అభ్యర్థినే ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ఆవిర్భవించిన "ఆల్ తెలుగు ప్రజాపార్టీ" బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ "ఆల్ తెలుగు ప్రజాపార్టీ" అభ్యర్థిగా డా. కటికల శివ భాగ్యారావు(ఐ ఆర్ ఎస్ వి ఆర్ ఎన్) ను కాగిత వరప్రసాద్ అను నేను కటికల శివ భాగ్యారావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నానని తెలిపారు. ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రధాన ఉద్దేశ్యాలైన 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు, 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న 2024 ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఏపీ స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కటికల రవికుమార్, గుంటూరు జిల్లా ఇన్చార్జి రామిశెట్టి బాలు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






నిరుద్యోగ నిర్మూలన విద్యను పూర్తి చేసుకొని జీవితంలో స్థిరపడాలని యోచించే ప్రతి విద్యార్థికి వారి ఆసక్తి ప్రాతిపదికన ప్రభుత్వ శిక్షణ కేంద్రాలకు తరలించి భోజనం వసతి కల్పించి వారిని ఉద్యోగస్తులుగా, పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారస్తులుగా తయారుచేసి ఈ సమాజానికి అందించి వారి తల్లిదండ్రుల ముఖంలో చిరునవ్వుని చూడాలన్న లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నాం..

స్వచ్ఛ పాలన ఈ సమాజంలో పేరుకుపోయిన అవినీతిని వాటి విధానాలను పూర్తిగా నిర్మూలించి ప్రజలకు స్వచ్ఛమైన సర్వ స్వతంత్రవు అవినీతి రహిత పాలనను అందించాలన్న లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా చేస్తాం.



## 1132 మంది పోలీసులకు పతకాలు..

**తెలంగాణకు 20, ఏపీకి 9 అవార్డులు**



ఢిల్లీ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను ప్రకటించింది.. మొత్తం 1132 మందికి ఈ అవార్డులు లభించాయి.. ఇందులో 275 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 102 మందికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు, 753 మందికి పోలీస్ **(మిగతా 2లో..)**

## ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసేందుకు ఓటు వేయాలి: ప్రధాని

ఢిల్లీ: దేశ ప్రజా స్వామ్యాన్ని పరిపుష్టం చేసేం దుకు అందరూ ఓటు వేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఓటర్ల దినోత్సవం భారత శక్తివంతమైన ప్రజాస్వామ్య పండుగ అని కొనియాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించే బాధ్యత అందరిపై ఉందన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశంలో మీ పేర్లను సువర్ణాక్షరాలతో చెక్కవచ్చునని మోడీ చెప్పారు.












## దైవ కార్యక్రమం అంటే ఎంతో ఇష్టం..

### ప్రముఖ యువ పారిశ్రామికవేత్త ఆర్మీ విజయ్



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 25 :దైవ కార్యక్రమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని ప్రముఖ పారిశ్రామిక ఆర్మీ విజయ్ అన్నారు. మండల పరిధిలోని పేరలి - బక్కవారిపాలెం గ్రామంలో చర్చి ప్రతిష్ఠ మహొత్సవంలో పాల్గొని సంఘమునకు 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్మీ విజయ్ మాట్లాడుతూ గ్రామంలో చర్చి నిర్మాణాన్ని సంఘ సభ్యులు అందరూ సమిష్టిగా కలిసి నిర్మించుకోవడం ఆనందదాయకం అన్నారు. తనవంతుగా ఈ సాయాన్ని అందించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గం సమాజం లోని ప్రతి ఒక్కరు అనుసరిస్తే గ్రామాలు సస్యశ్యామలంగా, ప్రేమానురాగాలతో ఉంటాయన్నారు. బాపట్ల నియోజకవర్గం లో ఇప్పటికే ఎందరో పేదలకు సేవా కార్యక్రమాలు చేశానన్నారు. తనకు గొప్పలు చెప్పుకోవడం కంటే ఆపదలో సాయం చేయడమే అలవాటుగా మారిందన్నారు. అనంతరం మంచి మనసుతో చర్చ్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన ఆర్మీ విజయ్ ని సంఘ పెద్దలందరూ కలిసి సన్మానించారు. ఆర్మీ విజయ్ భవిష్యత్తులో సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. భవిష్యత్తులో ఆయనకు ఎల్లవేళలా అండగా ఉంటామని స్థానిక యువత మహిళలు సంఘ సభ్యులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, ఆర్మీ విజయ్ అభిమానులు పాల్గొన్నారు

## ఏపీసిసి చీఫ్ షర్మిల పై అవాకు లు చవాకులు పేలితే సహించే ప్రసక్తే లేదు

## :కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు

**గుంటూరు జిల్లాలో జరుగను న్న ఏపీసిసి చీఫ్ షర్మిల సమావే శాన్ని జయప్రదం చేయాలి**
**రాహుల్ గాంధీ ప్రజాదరణ చూసి బిజెపి కుయుక్తులు**
**రాజన్న రాజ్య స్థాపనకై కాంగ్రె స్ లోకి షర్మిల**
**బాపట్ల ప్రాంతం నుంచి పోటీ చేస్తే షర్మిలకు సంపూర్ణ మద్దతు**
**భారీ ర్యాలీగా బాపట్ల నుండి సభకు తరలిరావాలని పిలుపు**





బాపట్ల, జనవరి 25, ప్రజా పాలన : ఏపీసీసీ చీఫ్ వైయస్ షర్మిల పట్ల అవాకులు, చవా కులు పేలితే సహించే ప్రసక్తే లేదని, పరోక్షంగా సినీ డైరెక్టర్ ఆర్జీవిని, కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు హెచ్చరించారు. ఈనెల 26వ తేదీ గుంటూరులో జరగనున్న ఉమ్మడి గుంటూరు జిల్లా నియోజకవర్గాల సమీక్ష సమావేశానికి సంబంధించిన వివరాలు వెల్లడించేందుకువిలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంజిబాబు మాట్లాడుతూ, నైతిక విలువలు పాటించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దిగజారుడు రాజకీయాలు చేయాల్సిన అవసరం తమ పార్టీ కి లేదని, ఏపీసీసీ చీఫ్ అయిన ఓ మహిళ పట్ల అర్థం పర్థం లేకుండా వైసిపి నేతలు, వైసీపీ సానుభూతిపరులు మాట్లాడే తీరు సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. ఆ మాట్లాడే వారు ముందు తమ చరిత్ర ఏందో తెలుసుకోవాలని హెచ్చరించారు. భారత్ జోడో యాత్ర ద్వారా, రాహుల్ గాంధీ విశేష ప్రజాదరణ పొందటం చూసి, ఓర్వలేక అసూయతో బిజెపి ప్రభుత్వం కుయుక్తులు పన్నడం దారుణం అన్నారు. ఎలక్షన్స్ తర్వాత రాహుల్ గాంధీ ని అరెస్ట్ చేస్తామంటూ, ప్రచారం చేసుకోవడం తాము ఓడిపోతున్నామని, బిజెపి స్వయంగా ఒప్పుకోవడానికి సంకేతం అన్నారు. దీన్ని బట్టి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం లో గెలిచేది ఖాయమని, కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని స్పష్టం చేశారు. గుంటూరులో జరిగే షర్మిల సభకు, ఆయా నియోజ క వర్గాల నాయకులు, కార్యకర్త లు భారీ ర్యాలీగా తరలిరావాల ని పిలుపునిచ్చారు.

## ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే 25 లక్షల వరకు ఉచిత వైద్యం: ఒమ్మి రఘురామ్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : వైఎస్సార్ ఆరోగ్యశ్రీ. ఈ పథకం క్రింద ప్రభుత్వం రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తోందని, దురదృష్టవశాత్తు కుటుంబంలో ఎవరికైనా జబ్బు చేసినా.. ప్రమాదం సంభవించినా ఈ పథకం కింద ఉచితంగా చికిత్సలు పొందవచ్చునని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేటలో కొన్ని కుటుంబాలకు ఆయన ఈ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఈ పథకం కింద వైద్య ఖర్చుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచిందని, రాష్ట్ర 1.48 కోట్ల స్మార్ట్ కార్డులను వైద్య శాఖ ముద్రించిందని. గ్రామ, వార్డు సచివాలయాల వారీగా కార్డుల పంపిణీ చేస్తున్నామన్నారు.కాగా ఇప్పటివరకు 1,04,326 కార్డుల పంపిణీ పూర్తి అయిందన్నారు.2007 లో ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖరరెడ్డి గారు ఆరోగ్యశ్రీ ని ప్రవేశ పెట్టారని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలను 1,059 రోగాల నుంచి 3,257 రకాల రోగాలను పెంచారన్నారు.ఆరోగ్య ఆసరా కింద చికిత్స అనంతరం అందిస్తున్న భృతి, రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు పొందగలగటం వంటి ప్రయోజనాలన్నీ ప్రజలకు తెలియజేస్తున్నారు. సులువుగా ప్రజలు పథకం సేవలు పొందడం కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ యాప్‌ను రూపొందించింది అన్నారు. పేదలకు మేలు చేస్తూ,ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని మరొకసారి గెలిపించుకొంటే పేదలు బాగుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, సచివాలయం2 కన్వీనర్ రెడ్డి భాను ప్రతాప్, వైసీపీ నాయకులు నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు,దత్తి శ్రీనివాస్, కోరాడ సుబ్బారావు,బంట్టు బుజ్జి బాబు,నక్కా వీర బ్రహ్మం , మేడిసెట్టి బాలకృష్ణ, కొల్లు సతీష్, తాడి రాంబాబు,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిగట్టు పనుల అవినీతిపై నిరాహార దీక్ష చేపడతా: మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని పొన్నపల్లి వద్ద గోదావరి ఏటిగట్టు పనుల్లో జరిగిన అవినీతి పై అధికారులు నిగ్గు తేల్చకపోతే నిరాహారదీక్ష చేపడతానని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారుమాధవ నాయుడు స్పష్టం చేశారు. పొన్నపల్లి వద్ద జరుగుతున్న ఏటిగట్టు పనులను గురువారం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఏటిగట్టు పనులను బినామీ కాంట్రాక్టర్ పేరుతో నిర్వహిస్తూ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ఇప్పటికే నాణ్యత లేకుండా పనులు చేస్తూ ఎమ్మెల్యే తాను ఇంజనీరుగా భావిస్తూ ఇలా జారిపోతునే ఉంటుందని అంటే అర్థం ఏమిటని మాధవ నాయుడు ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏటిగట్టు పనులు అంచనాలను ఇంకా పెంచి ఏటీఎంలా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ఏటిగట్టు పనుల్లో నాణ్యత లేదని ఆరు నెలలు క్రితం అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఈ విషయంపై అధికారులు వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. రూ.26.32 కోట్లతో చేపట్టిన ఏటిగట్టు మరమ్మతుల పనులు మొదలు పెట్టిన ఆరు నెలలోనే నాణ్యత లోపంతో గోదావరి పాలు అయ్యిందని పనులు జరుగుతుండగానే ఫౌండేషనులో నాసిరకం రాళ్లు వాడటం, నాణ్యత లోపంతో ఏటిగట్టు జారిపోయిందని ఆయన విమర్శించారు. ఏటిగట్టు పనుల్లో అవినీతి జరిగిందని విజిలెన్స్ మరియు ఉన్నత అధికారు లకు పిర్యాదు చేసినా ఏ ఒక్క ఉన్నతాధికారి కూడా పట్టించుకోలేదంటే చీఫ్ విప్ ముదునూరి ప్రమేయం ఏమేరకు ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నాణ్యత లోపంపై పనులలో అవినీతిని నిలదీయకుండా ఎమ్మెల్యే ప్రసాదరాజుకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని పనుల్లో జరిగిన అవినీతి, నాణ్యత లోపం తేల్చకుండా పనులు చేస్తూ మరోసారి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ పనుల్లో జరిగిన అవకతవకలపై గతంలోనే తాను అధికారులకు పిర్యాదు చేశామన్నారు. ఏటిగట్టు పనుల నాణ్యత లోపంపై విజిలెన్స్ మరియు ఉన్నత అధికారులు స్పందించకపోతే ఫిబ్రవరి ఒకటి నుండి ఏటిగట్టు పనులలో జరిగిన అవినీతిపై ఉద్యమిస్తామని బండారు మాధవనాయుడు స్పష్టం చేశారు.

## గోకవరం బ్రాంచ్ లో ఘనంగా ఏజెంట్స్ వృత్తి రక్షన దినోత్సవ కార్యక్రమం



గోకవరం ప్రజా పాలన జనవరి 25: గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ లో ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజెంట్స్ ప్రొఫెషన్ ప్రొటెక్షన్ డే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్,సెక్రెటరీ కోరుకొండ నూకరాజు, నాగారపు నాగరాజు మాట్లాడుతూ ఏజెంట్స్ ప్రొఫెషన్ ప్రొటెక్షన్ అనేది మొదటిసారిగా 1945 జనవరి 24 వ తేదీన భారతదేశంలో ఉన్న ఏజెంట్ మిత్రులందరూ ఒక్క తాటిపైకి వచ్చి డైనమిక్ సీనియర్ లీడర్ ఎస్.ఎస్.ఆలీ నేతృత్వంలో మన ఏజెంట్స్ యొక్క హక్కులను కాపాడడం కొరకు ఏ. పి.పి.డి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రెండు నెలలు కష్టపడి మంచి వ్యాపారం చేసి రాజమండ్రి డివిజన్ లోనే మన బ్రాంచ్ ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఏజెంట్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు తలారి సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ పాలసీదారులతో గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని వారికి ఏ పాలసీ కావాలో వారి యొక్క అవసరాన్ని గుర్తించి, తదనగుణంగా పాలసీలు ఇచ్చి మన వ్యాపారం అభివృద్ధి పరచుకోవాలని, అలాగే స్టాప్ తో మంచి స్నేహ సంబంధాలు .పెంపొందించుకొని, మంచి వాతావరణంలో ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ సందర్భంగా గోకవరం బ్రాంచ్ లో సీనియర్ ఏజెంట్స్ మిత్రులైన పాపాని అప్పారావు, ఎర్రి నాయుడు, పెద్దిరెడ్డి అప్పారావు, తలారి సూర్య ప్రకాష్ రావును సాలువాతో, పూలమాలతో ఘనంగాసన్మానించారు.ఏ.పి పి డే సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తీపిని తినిపించుకున్నారు. ఏజెంట్స్ మిత్రులందరికీ అలాగే స్టాప్ కి స్వీట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పంపల వెంకన్న దొర, డివిజనల్ కౌన్సిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా,ఈసీ మెంబర్స్ వాకచర్ల రామకృష్ణ,కర్రి బండి విష్ణుమూర్తి, తాటికొండ సుబ్రమణ్యం, పి రాజు, గొర్రుల అర్జున్ నాయుడు,మెప్పెల్లి జయరాజు, ఎం సూరిబాబు తదితర ఎల్ఐసి ఏజెంట్స్ పాల్గొన్నారు.

## వెనిగండ్ల రాము అధ్వర్యంలో 28వ వార్డులో కోనసాగుతున్న భవిష్యత్ కార్యక్రమం



గుడివాడ : టిడపి ఇంన్‌చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గురువారం స్థానిక 28వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మజా మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాకరాల సురేష్, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, పట్టణ కార్యదర్శి పోలాసి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కాటి విశాలి, శౌంఠి రామకృష్ణ, పొట్లూరి కృష్ణారావు, జనసేన పట్టణాధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు గొర్జీ సత్యనారాయణ, పులవర్తి డేవిడ్, కొడాలి రాజా, రెడ్డి అప్పారావు, కర్రా జయశ్రీ, ప్రియనాదుడు, సందు పవన్, వేమూరు త్రినాథ్, బుడమ వీర్రాజు, నాగిశెట్టి మణికంఠ ,కొరడా పండు, నాగిశెట్టి లోకేష్, గొర్ల శ్రీలక్ష్మీ, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆసరా కాదు.. అక్కచెల్లెమ్మలకు టోకరా

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**

**రాష్ట్రంలో అభివృద్ధి తప్ప, అరాచకం,విధ్వంసమే,**

**అంగన్వాడీలపై ప్రభుత్వం ఉక్కుపాదం**

**డ్వాక్రా వ్యవస్థను నాశనం చేసిన వైసిపి**



పర్చూరు, జనవరి 25, ప్రజాపాలన : వైసీపీ ప్రభుత్వ పాలనలో, అక్కచెల్లెళ్లకు ఆసరా కరువైందని, టోకరానే మిగిలిందని, రాష్ట్రంలో అభివృ ద్ధి తప్ప, అరాచకం, విధ్వంసమే కొనసాగుతుందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అన్నారు. నాడు అధికారం కోసం, నేడు అధికారంలోకి వచ్చాక, నోరు తెరిస్తే అక్క చెల్లెమ్మలంటూ, కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి, ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్షకట్టి, ఉక్కుపా దం మోపిన జగన్ రెడ్డి, ఆసరా కింద మహిళలను ఉ ద్ధరిస్తాననడం, సిగ్గుమాలిన చర్య కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో దిన దిన ప్రవర్ధమానంగా వెలిగిన డ్వాక్రా వ్యవస్థను, కూకటివేళ్లతో పెకలిస్తున్న జగన్ రెడ్డి, ఆసరా పేరుతో తానేదో పొదుపుసంఘాలను ఉద్ధరించే స్తున్నట్టు మాట్లాడటం, దెయ్యాలు వేదాలు వల్లించడమే అన్నారు. రాష్ట్రంలో కోటీ 14లక్షల మంది డ్వాక్రా మహిళలుంటే, 79 లక్షల మందికే అసరా అంటూ, సకాలంలో డ్వాక్రా రుణాలు చెల్లించిన 75శాతం మందికి టోకరా వేయడం, మోసం చేయడం కాదా అని అన్నారు. చంద్ర న్న హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ రూ.5లక్షల వరకు వర్తింపజేశారని, జగన్మోహన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రూ.10 లక్షల కు పెంచుతానని నమ్మించి, తీరా అధికారంలోకి రాగానే, రూ.3 లక్షలకు కుదించడం మహిళలను మోసం చేయడం కాదా అన్నారు. రూ.3 లక్షలకు కూడా సున్నావడ్డీ కేంద్రమే భరిస్తోంది తప్ప, జగన్ రెడ్డి ఇచ్చిందేంటి అని ప్రశ్నించారు. వృద్ధాప్యంలో ఆదుకుంటాయని, డ్వాక్రా మహిళలు దాచుకున్న రూ.2,118 కోట్ల అభయహస్తం నిధులను, దారి మళ్లించడమే మహిళా సంక్షేమమా అన్నారు. ఉన్నతి పథకంతో ఎస్సీ, ఎస్టీ మహిళలకు చంద్రబాబు రూ.800 కోట్లిస్తే, జగన్ రెడ్డి ఆ పథకాన్ని రద్దు చేశాడన్నారు. 45ఏళ్లకే పెన్షన్ పేరుతో హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చాక, నాలుక మడతేసి చేయూత అంటూ దగా చేశాడని, రూ.1.80లక్షలు అందాల్సిన సాయానికి గండికొట్టాడన్నారు.నిత్యావసరాల ధరలు, అప్పులు, పన్నులు, ఛార్జీలతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు, రుణమాఫీని పక్కాగా అమలు చేసిందన్నారు.85 లక్షల డ్వాక్రా మహిళలకు, మూడు విడతల్లో ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.8,500కోట్ల రుణాలు మాఫీ చేశామని గుర్తు చేశారు.అందరికీ సమన్యాయం చేయాలనే లక్ష్యంతో, పసుపు,కుంకుమ పేరు కింద, 2018-19లో రూ.10 వేల కోట్లు చెల్లించారని, వడ్డీ రాయితీ కింద రూ.2,514 కోట్లు చెల్లించామన్నారు.అయినా టీడీపీ రుణమాఫీ చేయలే దంటూ, జగన్ రెడ్డి ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సాగిస్తున్న ప్రగతి పథానికి, తెలుగుదేశం ప్రభు త్వం వేసిన పునాదులే కారణం అన్నారు.మహిళలకు ఆస్తిహక్కు, రాజకీయంగా 9శాతం రిజర్వేషన్లు, స్త్రీ అభ్యున్నతికి పద్మావతీ మహిళా యూ నివర్సిటీ ఏర్పాటు, స్థానిక సంస్థలు, కళాశాలల ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్లను అమలు చేసింది తెలుగుదేశమే అన్నారు. డ్వాక్రా వ్యవస్థ ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, ఎప్పుడూ ఎవరూ ఊహించని విధంగా అంతర్జాతీయ వేదికలపై మహిళ ల్ని నిలబెట్టిన ఘనత చంద్రబాబు దేనని అన్నారు. దేశంలోనే తొలిసారిగా దళితమహిళకు స్పీకర్ పదవి, మహిళాకండక్టర్ల నియామకం, దీపం పథకం కింద 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు, మహిళల పేరు మీదనే ఇళ్ల పట్టాలు- భూముల కొనుగోలు, డ్వాక్రా మహిళలకు రైతు బజార్లు, ఇసు క ర్యాంపుల నిర్వహణ బాధ్యతలతో, మహిళా శక్తిని గుర్తించామన్నారు.

**మహిళా ద్రోహి జగన్ రెడ్డి**

మద్య నిషేధమని మహిళల ఓట్లు వేయించుకుని, పిచ్చి మద్యంతో మాంగళ్యాలు తెంచడమే మహిళోద్ధారణా అని ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించా రు. డ్వాక్రా నిర్వీర్యం చేసి, స్త్రీ నిధి, ఉన్నతి రద్దు చేశారు.ఎన్టీఆర్ బేబీ కిట్లు, తల్లీబిడ్డా ఎక్స్ ప్రెస్, దీపం పథకాలు నాశనం చేశాడు. బాలింత లకు రూ.5 వేలు నిలిపివేశాడు. పెళ్లి కానుక పథకాన్ని రద్దు చేసి, కళ్యాణ మిత్రల్ని రోడ్డున పడేశాడన్నారు. అంగన్వాడీలు, ఆశావర్కర్లు, గోపా ల మిత్రల రద్దు, కల్యాణమిత్ర, బీమామిత్ర, పశుమిత్రలుగా పనిచేస్తున్న7000 మందికి పైగా సిబ్బందిని, విధుల నుంచి తొలగించారన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఏపీని మార్చారని, అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ గా రాష్ట్రం మారిందన్నారు.

# సంక్షేమ పాలనకు ప్రతిరూపమే వైసీపీ ప్రభుత్వపాలన

**చీరాల ఎమ్మెల్యే బలరామ్, వైసిపి చీరాల ఇన్చార్జి వెంకటేష్**



చీరాల, జనవరి 25, ప్రజాపాలన : సంక్షేమ పాలనకు ప్రతి రూపమే వైసీపీ ప్రభుత్వపాలన అని, గత ఏ ప్రభుత్వ హయాంలో లేని విధంగా, అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, చీరాల ఎమ్మెల్యే బలరామ్, వైసిపి చీరాల ఇన్చార్జి వెంకటేష్ లు అన్నా రు. చీరాల మండలం, బోయినవారిపాలెం గ్రామంలో, 2 కోట్ల 23 లక్షల రూపాయలతో, నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్లు, సచివాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాలలో, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి చీరాల నియోజక వర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని, వైసిపి నేతలు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు, వైసిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.తొలుత వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ కు మహిళలు మంగళ హారతులు ఇస్తూ, దిష్టితీస్తూ, ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ బోయిన కేశవులు, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, నాదెండ్ల కోటేశ్వరరావు, సీనియర్ నేత బిట్రా శ్రీనివాసరావు, కోటి రవి, చప్పి డి రామచంద్ర, పృథ్వి ధనుంజయ, శీలం వేంకటేశ్వరమ్మ, ఎరిపిల్లి రమణ, పర్వతనేని శ్రీనివాసరావు, ఆవుల కొండలు, గుమ్మడి చిన్నబాబు, బక్కా చిన అద్దంకి రెడ్డి, షేక్ మస్తాన్, వివిధ హోదాలలో ఉ న్న నాయకులు, పంచాయతీరాజ్ డి.ఇ.శేషయ్య, సెక్రటరీలు పాల్గొన్నారు.

# కాకినాడలో “ ఆల్ తెలుగు ప్రజాపార్టీ “ రాజకీయ సమావేశం

కాకినాడ రూరల్ , సుందరానగర్ :ప్రజాపాలన ప్రతినిధి: ఆల్ తెలుగు ప్రజా పార్టీ ధనికుల పార్టీ కాదు, పేదల పార్టీ. రాబోయే ఎన్నికల్లో పేదలకే వెన్నుదాన్నుగా నిలుస్తాము ఈ పార్టీ పేద ప్రజల ఆశా జ్యోతి, ఎవరు కనివిని ఎరుగని విధంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేసి గెలిపిస్తామని ఈ పార్టీ ప్రోగ్రాం కన్వీనర్ మరియు బి సి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాతూరి సత్యకృష్ణ అన్నారు. కాకినాడ లో ఏటీపీపీ సమావేశం లో జిల్లాలు, మండలాలు, గ్రామాల నుండి వారిలో కొంతమంది ని కమిటీ సభ్యులుగా ఉత్తరాంధ్ర ప్రెసిడెంట్ ఎన్ వి వి రామచంద్రరావు నియమించడం జరిగినది వారిలో పెంకే శివ,జిల్లా ప్రెసిడెంట్, అనంతగిరి వెంకటేశ్వరరావు జిల్లా సెక్రటరీ గా, కాశీ శ్రీను కాకినాడ రూరల్ మండలం ప్రెసిడెంట్, రాజాపు



అప్పారావు జిల్లా అబ్సర్వర్ గా నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఉత్తరాంధ్ర ప్రెసిడెంట్ మాట్లాడుతూ “ ఆల్ తెలుగు ప్రజా పార్టీ “ని ప్రజల్లోకి తీసుకెళ్లి గడప గడపకు మాయొక్క 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు,12 గ్యారంటీలు విస్తృతంగా ప్రచారం చేస్తాము అని చెప్పారు. డా “ శివభాగ్యరావు గారు జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రెసిడెంట్ అయిన ఎస్ వి వి రామచంద్రరావు ను అనకాపల్లి ఎమ్ ల్ ఎ గా సీట్ కేటాయించాము. సమాజం లో పేదలకు అన్యాయం జరగకుండా చూస్తామని పుట్టిన ప్రతి బిడ్డ పేరుపై రూ. 1,00,000/- లు ఫిక్సడ్ డిపాజిట్ చేస్తామని, ఆ డబ్బుకు తల్లి తండ్రి గార్డియన్స్ గా ఉంటారని లక్ష రూపాయలపై వచ్చే వడ్డీ ఆ బిడ్డ కె సొంతమని భూమి లేని ప్రతి కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇస్తామని ,ఆదాయం వృద్ధి కొరకు 3 గేదెలు ఇస్తామని ప్రతి పేదవానికి పావలా వడ్డీ కె అప్పు ఇస్తామని,ఉచిత విద్య వైద్యం మందులు కూడా అందిస్తామని, గుడిసెలు లేని రాష్ట్రం గా మారుస్తామని, నిరుద్యోగ నిర్మూలన మా మేనిఫెస్టో లో పొందుపరిచామని, బి సి ని ముఖ్య మంత్రి గా చేస్తామని తెలిపిన ఏకైక పార్టీ ఆల్ తెలుగు ప్రజా పార్టీ అని ఆయన పేర్కొన్నారు. నమ్మి అప్పారావు, రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ మద్యం దశల వారీగా నిలిపి వేస్తామని, ఉచిత న్యాయ సాయం అందిస్తామని,వాలంటీర్స్ కు రూ.15000/- ల జీతం తో నియమిస్తూ అభివృద్ధి పధకాలు ప్రతి కుటుంబానికి అందేలా చూస్తామని చెప్పారు. ఉండవల్లి శ్రీనివాసరావు గారు రిజర్వేషన్స్ గురించి జనాభా ప్రతి పదికన ఓ సి లకు రిజర్వేషన్ కల్పిస్తామని కాపులకు 15- రిజర్వేషన్స్ కల్పిస్తామన్నారు ఈకార్యక్రమంలో ఆయనతో పాటు సత్యకృష్ణ, ఉండవల్లి శ్రీనివాసరావు, నమ్మిఅప్పారావు చింతల కృష్ణ, విజయవాడ ఈస్ట్ నియోజకవర్గం , జిల్లాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

**తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన పెన్షనర్లు**



గోకవరం ప్రజా పాలన జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు సంబంధించి ఉన్న పలు అపరిస్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండల ఎంప్లాయిస్ రిటైర్డ్ అసోసియేషన్ గురువారం గోకవరం తాసిల్దార్, ఎండిఓ కార్యాలయాలు ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 11వ పిఆర్సి లో 01.01.2022 నుండి తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ తిరిగి యధాతదంగా కొనసాగించాలని,70 సంవత్సరాలు నిండిన వారికి పది శాతం,75 సంవత్సరాలు నిండిన వారికి 15% పునరుద్ధరించాలన్నారు.అదే విధంగా పెండింగ్ లో ఉన్న డి ఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 11వ పిఆర్సి ఏరియర్స్ను వెంటనే చెల్లించాలని, హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన ఆసుపత్రిలో వైద్యం అందించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ పరిధి రెండు లక్షల నుండి 5 లక్షలకు పెంచాలనిపెన్షనర్లు డిమాండ్ చేశారు. అనంతరం పెన్షనర్లు కు ఉన్న అపరిస్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గోకవరం తాసిల్దార్ కు, ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు.రిటైర్డ్ పెన్షనర్లు ఆందోళనకు యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఎస్ కుమార్,యుటిఎఫ్ కార్యదర్శి డి గంగాధర్ తమ సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు జిహెచ్ఎం రామకృష్ణారావు,కార్యదర్శి పిల్లం గోరు పాపారావు, గౌరవ అధ్యక్షులు జే గవ్వర్ రాజు,ఉపాధ్యక్షులు ఎం చిన్నికృష్ణ, కోశాధికారి ఆర్ సి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ క్లబ్ ఆధ్వర్యంలో ట్యాబ్ ల పంపిణీ



నరసాపురం జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాయల్ క్లబ్ నరసాపురం వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్ లను, డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు రాయల్ క్లబ్ చైర్మన్ చేతుల మీదగా ట్యాబులు, డిక్షనరీలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే స్కిల్ డెవలప్మెంట్ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. తాను కూడా మీ స్థాయి నుంచి ఈ స్థాయికి రావడం జరిగిందని విద్యార్థు లకు వివరించారు. అనంతరం గ్రామ ప్రజలు, పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ చిన్నిమిల్లి సత్యనారాయణ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కొల్లపర్తి శ్రీనివాస్, మాజీ శాస్త్రవేత్త ఎం.వి సుబ్బారావు, రాయల్ క్లబ్ కార్యదర్శి, ప్రముఖ న్యాయ వాది యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, స్కూల్ కమిటీ చైర్మన్ పులపర్తి నాగేశ్వరరావు, యర్రంశెట్టి బాబ్జి, యర్రంశెట్టి హరికృష్ణ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఆధ్యాత్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ సర్ఫ్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె

**జేఏసీ చైర్మన్ పాలడుగు నాగరాజు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : గ్రామీణ పేదరిక నిర్మూలన (ఎస్ఈఆర్పీ)సంస్థను ప్రభుత్వ సంస్థగా గుర్తించాలని జేఏసీ చైర్మన్ పాలడుగు నాగరాజు గురువారం విజయవాడ ధర్నా చౌక్ లో డి. ఆర్.డి.ఏ -వై. కె.సి ఉద్యోగుల నిరవధిక సమ్మె సంధర్భంగా చైర్మన్ పాలడుగు నాగరాజు మాట్లాడుతూ జేఏసీ కమిటి పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల్లో తమ ఉద్యోగులు ప్రధాన భూమిక పోషించామన్నారు. ఉద్యోగుల ను క్రమబద్దీకరణ, డీఏ తో కూడిన పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియమకాలు, ఉద్యోగుల వయస్సు 62 సంవత్సరాలు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ధనుంజయ రెడ్డి కన్వీనర్ శోభన్ బాబు కో కన్వీనర్ ట్రెజరర్ మూర్తి తదితర జిల్లాలకు చెందిన మరియు ఎన్టీఆర్, కృష్ణ, జిల్లాలకు చెందిన మొత్తం సర్ఫ్ ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు.

## జనవరి 26 న జరిగే రిపబ్లిక్ వేడుకల్లో ప్రతి ఒక్కరూ డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఫోటో పెట్టి జరపాలి

**ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: జనవరి 26 న జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో రాజ్యాంగం రచించిన రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ గురుంచి చెప్పరు.కనీసం కొన్నిచోట్ల అయన ఫోటో కూడా పెట్టక పోవడం శోచనీయం అని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులునక్కా కాంతారావు అన్నారు.రిపబ్లిక్ డే కి సంబంధం లేని వ్యక్తుల ఫోటో లు పెట్టి రాజ్యాంగం గురించి మాట్లాడతారు భారత దేశంలో ప్రజలందరికీ, విద్య,ఉద్యోగంరాజకీయ, రంగాలలో రిజర్వేషన్లు, ప్రతి ఒక్కరి కి ఓటు హక్కు, మహిళా రిజర్వేషన్లు, మహిళలు కు ఆస్తి హక్కు, సాధించిపెట్టిన అంబెద్కర్ ను పాలకులు, అధికారులు మరచి పోవడం చాలా దారుణం అని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావుఅన్నారుతన కుటుంబాన్ని, తన ఆరోగ్యం ను లెక్క చేయకుండాభారతదేశం యొక్క ప్రజల గురించి సంక్షేమ కోసం తన ప్రాణాలను పణం గా పెట్టినడాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ ఫోటో పెట్టి రిపబ్లిక్ వేడుకలు నిర్వహించాలనిఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు కోరారు

## శివాలయ అభివృద్ధిపై సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

నందిగామ జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి:శ్రీ రా మలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయం అభివృద్ధిపైఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ప్రత్యేక స మావేశం నిర్వహించారు ఈ సమావేశంలో భాగంగా



సి.జి.ఎఫ్. నిధులు రూ.1.30 కోట్లతో శివాలయం అ భివృద్ధిపై ఆలయ పండితులు, దేవాదాయ శాఖ అధి కారులు, ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించారుత్వర లోనే ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 4 ఉప ఆల యాల నిర్మాణం - పవళింపు సేవ, అద్దాల మండపం వంట షెడ్డు- స్ట్రాంగ్ రూమ్ -నందిమండపం - ఆలయ ఆవరణలో ఫ్లోరింగ్- ఆలయానికి రంగులు- వైరింగ్ జ నరేటర్ ఏర్పాటు - రథం షెడ్డు - ఈవో మరియు చైర్మ న్ కార్యాలయాల నిర్మాణం - ఆలయానికి సోలార్ విద్యుత్తు ప్రక్రియ పరికరాల ఏర్పాటు కు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో తీర్మానించిన ఆలయ ఈవో గంగాధర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభి వృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు వేగవంతంగా తయారు చేయాలని ఆలయానికి సంబంధించిన ఏ విషయంలో కూడా రాజీ పడకుండా అత్యంత ప్రతిష్టాత్మక నిర్వహించాలని.. భక్తులకు ఇటువంటి ఇ బ్బందులు రాకుండా చూడాలని. డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ చూచించారుఈ కార్యక్రమంలో దేవా దాయ శాఖ డీఈ గోపాలకృష్ణరాజు, ఈఈ దుర్గేష్ కు మార్, ఏయస్ సతీష్, ఏఈ కుమార్, ఈవో గంగాధర్, ఆలయ పండితులు బాల, ప్రసాద్, ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అడుగులోనూ పేదవాడికి మంచి జరగాలన్నదే వైయస్ జగన్ ధ్యేయం :ఎమ్మెల్యేమొండితోక జగన్

కంచికచర్ల జనవరి 25 ప్రజా పాలన ప్రతినిధి మండ లంలోని గొట్టుముక్కల గ్రామంలో “గడపగడపకు -మన ప్రభుత్వం” కార్యక్రమంలో భాగంగా గురువారం ప్ర తి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథ కాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయుస్సార్ కాం గ్రెస్ పార్టీ పునాదులు ప్రజల పట్ల ప్రేమలోంచి పుట్టా యనిపేదల



కోసం తీసుకువస్తున్న విద్యా విప్లవంలో, వాళ్లకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో, వారి కోసం కట్టిస్తున్న ఇ ళ్లల్లో, గ్రామాల్లో ఎటువంటి లంచాలు, వివక్ష లేకుండా అక్కచెల్లెళ్లకు, రైతన్నలకు, అవ్వా తాతలకు, పిల్లలకు మంచి జరిగేలా అందిస్తున్న సేవల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన తీరు కనబడుతుందని చె ప్పారు. నాలుగేళ్ల పాలనలో చేసిన మంచే వైయస్ జ గన్ బలమని.ఇదే జగన్ నినాదమని తెలిపారు. చం ద్రబాబు పాలనను - వైయస్ జగన్ పాలనను బేరీజు వేసి తేడాను ప్రజలు గమనించాలని.. తెలుగుదేశం హయాంలో అధికారం అంటే దోచుకోవటం, పంచుకో వటం, తినుకోవడం అని.. అప్పుడు ఇప్పుడు అదే రాష్ట్రం, అదే బడ్జెట్, మారిందల్లా కేవలం జగన్ మాత్ర మేనని.. మరి వాళ్ళు ఎందుకు ఈ సంక్షేమ కార్యక్ర మాలు చేయలేకపోయారో.. వైయస్ జగన్ ఎందుకు అమలు చేయగలుగుతున్నాడు అనేది ప్రజలు తెలు సుకోవాలన్నారు. ప్రజలకు మంచి జరుగుతుంటే చం ద్రబాబుది ఓర్వలేని తనమని ఎద్దేవా చేశారు. ప్రజ లంతా ఏకతాటిపై వచ్చి వైయస్ జగన్ ను మరో మా రు ముఖ్యమంత్రి గా చేయటానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తది తరులు పాల్గొన్నారు

## 1132 మంది పోలీసులకు పతకాలు..

(మొదటి పేజీ తరువాయి)

విశిష్ఠ సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను ప్రకటించింది. ఇందులో తెలంగాణ నుంచి 20 మందికి, ఎపి నుంచి 9 మందికి అవార్డుల లభించాయి.గ్యాలంట్రీ పతకాలు దక్కించుకున్న 277 మందిలో అత్యధికంగా జమ్మూకశ్మీర్ నుంచి 72 మంది పోలీసులు, ఛత్తీస్‌గఢ్ నుంచి 26, ఝూర?ండ్ నుంచి 23, మహారాష్ట్ర నుంచి 18 మంది ఉన్నారు. సీఆర్పీఎఫ్‌నుంచి 65, సశస్త్ర సీమాబల్ నుంచి 21 మంది ఈ పతకాలు అందుకోనున్నారు. లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న 119 మంది, జమ్మూకశ్మీర్‌లో పనిచేస్తున్న 133 మందికి ఈ మెడల్స్ దక్కాయి.

తెలంగాణ నుంచి 20మందికి,ఎపి నుంచి 9 మందికి అవార్డులు ..

ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 20, ఆంధ్రప్రదేశ్ నుంచి 9 మందికి పతకాలు దక్కాయి. ఏపీలో 9 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు ఇవ్వనున్నారు. తెలంగాణ నుంచి ఆరుగురు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరు రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు, 12 మంది పోలీసు విశిష్ఠ సేవా పతకాలు అందుకోనున్నారు. తెలంగాణ అదనపు డీజీపీలు సౌమ్యా మిశ్రా, దేవేంద్ర సింగ్ చౌహాన్‌కు రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు దక్కాయి.

## రాజ్యాంగం నుండి సెక్యులర్ అనే పదం తొలగిస్తే దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తాం: దొమ్మేటి సుధాకర్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : మనది సెక్యులర్ దేశం ఇక్కడ వేల సంవత్సరాలుగా అన్ని మతాలవారు ఎన్నో భాషలు వారు కలిసి జీవిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలోని సెక్యులర్ అనే పదం తొలగించి మన దేశాన్ని హిందూ దేశంగా ప్రకటించడానికి అడుగులేస్తే అందరితో జైశ్రీరామ్ అని చెప్పించాలని క్రైస్తవ ముస్లిం మతాలను దేశంలో దీనిని వ్యతిరేకిస్తూ సెక్యులర్ వాదులంతా సమైక్యంగా ఉద్యమించాలని ఆల్ ఇండియా ప్రేయర్ అండ్ అప్పిల్ జాతీయ అధ్యక్షులు హైకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ దొమ్మేటి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి మద్దతు పలుకుతూ ఆంధ్ర రాష్ట్రంలోని సంఘ కాపరులు సహవాసాలన్నీ సమైక్యంగా ఈనెల 29 విజయనగరం కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వద్ద ఫిబ్రవరి 10వ తారీఖున కాకినాడ మెక్లోరిన్ గ్రౌండ్లో మహా ఉపవాస ప్రార్థన మరియు నిరాశనులు ఏర్పాటు చేసి వారి కొరకు సిద్ధపాటు ప్రార్థనగా ఈరోజు కాకినాడ గోడారిగుంటలోని విడుదల టెంపుల్ నందు కాకినాడ జిల్లా సంధ్య కాపరుల కార్యవర్గ సభ్యుల ప్రార్ధన సావాసం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి సిఐసి ఇంటర్నేషనల్ అధ్యక్షులు అధ్యక్షన జరగగా దీనికి మద్దతు తెలుపుతూ దళిత ఐక్య సమేత జాతీయ అధ్యక్షులు డాక్టర్ దొమ్మిటరాజ సతీష్ వైఎంసిఏ ప్రెసిడెంట్ రాజమండ్రి శ్రీ కోలమూరి ప్రభాకర్ వైసిపి క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి మడికి సోనియా రీజనల్ చైర్మన్ జేఏసీ అధ్యక్షులు ఐజాక్ మరియు జేఏసీ పట్టణ అధ్యక్షులు రెవరెండ్ రాజాజీ మెక్లోరెన్ రిటైర్డ్ హెచ్ఎం డి సుధాకర్ మరియు ప్రముఖ ముస్లిం నాయకులు ప్రసంగించిగా పట్టణంలో ప్రముఖులు క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ దొమ్మేటి సుధాకర్ ఆధ్వర్యంలో భారతదేశంలో సెక్యులర్ అనే పదం తొలగిస్తే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఫిబ్రవరి 10వ తారీఖున మెక్లరీన్ గ్రౌండ్ జరగబోయే మహాసభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలోదళిత ఐక్య సమైక్య నేషనల్ ప్రెసిడెంట్ దొమ్మేటి రాజా సతీష్, జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర, దళిత ఐక్యసమైక్యనాయకులుఅడ్వకేట్ మడికి డేవిడ్,అడ్వకేట్ రవి, వేములు సత్తిబాబు, దళిత ఐక్య సమైక్య నాయకులు,సంఘ కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 26, జనవరి 2024**

## సిరిసిల్ల 'నేత' సంక్షోభం ఎవరి పాపం?

సిరిసిల్ల నేత రంగంలో ఇటీవల సంక్షోభం ఏర్పడిందని పతాక స్థాయిలో వార్తలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా వ్యవహరించిన కేటీఆర్ నేడు సిరిసిల్ల 'టూరిస్టు' శాసనసభ్యులుగా విధులను నిర్వర్తిస్తున్నారు! గతంలో అప్పుడప్పుడు వచ్చేవారు, ఇప్పుడు తరుచుగా సిరిసిల్లకు వచ్చి పరామర్శిస్తున్నారు. ప్రస్తుతం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఏర్పడ్డ సంక్షోభానికి కారణం తాము కాదన్నట్టు, తమ ప్రమేయం ఏదీ లేదన్నట్టు, ప్రస్తుత ప్రభుత్వం ఆదుకోవాలని చౌకబారుగా డిమాండ్లు చేస్తున్నారు. 2014కు ముందు ఇక్కడి నేత పరిశ్రమ అప్పుడప్పుడు కుదుపులకు లోనైనప్పటికీ డిమాండ్ సప్లై ఆధారంగా స్థిరంగానే నడిచింది. 2014 తర్వాత నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల నేత పరిశ్రమ రంగంలో జోక్యం చేసుకోవటం మొదలుపెట్టింది. బతుకమ్మ చీరలు, రాజీవ్ విద్యా మిషన్ పాఠశాల యూనిఫాంలు, గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు బహుమతులు, మైనార్టీ సోదరులకు రంజాన్ సందర్భంగా తోఫాలు అందించే క్రమంలో సిరిసిల్ల నేత పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చారు. తద్వారా సిరిసిల్ల నేత పరిశ్రమ పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడేలా చేసారు. తామే సిరిసిల్ల నేత పరిశ్రమను సంరక్షించామనే ప్రచారం ఇబ్బడి ముబ్బడిగా చేసుకున్నారు. 90వ దశకంలో చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ఏర్పడ్డ సంక్షోభం వలన సిరిసిల్లలోని నేత కార్మికులు కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అప్పుడున్న సిరిసిల్ల శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయారు. పరిష్కార మార్గంగా సిరిసిల్ల నేత పరిశ్రమను కుటీర పరిశ్రమగా గుర్తించి 2006 నుంచి విద్యుత్తు చార్జీలలో 50శాతం రాయితీ ప్రకటించారు. తద్వారా నేత పరిశ్రమను ఆదుకున్నట్లయింది. నేత కార్మికులందరికీ ఇంటికి 35కిలోల బియ్యం ఉచితంగా ఇచ్చేలా అంత్యోదయ కార్డులను జారీ చేశారు. స్త్రీలకు పావలా వడ్డీ రుణాల సౌకర్యాలను పెద్ద మొత్తంలో అందజేశారు. స్త్రీ స్వయం శక్తి పొదుపు సంఘాలను ప్రోత్సహించారు. ఆ తర్వాత నేత పరిశ్రమ సిరిసిల్ల పట్టణంలో ఉన్నత స్థితిలో కొనసాగింది. నాడు ఉన్న 30 వేల పవర్‌లూములలో 15 వేల వరకు కాటన్ బట్టను ఉత్పత్తి చేస్తే, మిగతా 15 వేల పవర్‌లూమ్స్‌పై పాలిస్టర్ ఉత్పత్తి చేసేవారు. కాటన్ క్లాత్ పరిశ్రమకు అనుబంధంగా 26 సైజింగ్‌లు, 120 వరకు చిన్న తరహా డయింగ్ యూనిట్లు కొనసాగాయి. సుమారు 3వేల మంది కార్మికుల వరకు ఆటో వాలాలు, రవాణా, హమాలీలు పనిచేసేవారు. నాటి 30 వేల పవర్‌లూమ్స్, అనుబంధ పరిశ్రమలన్నిటిపై కలిపి ఇరవై వేల మంది కార్మికులు బతికేవారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ రాయితీ, ఇతర రుణ సౌకర్యాలు చేయూతను అందించాయి. తెలంగాణలో టీఆర్ఎస్ 2018లో రెండవసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత నేత పరిశ్రమను ఆదుకునే పేరుతో బతుకమ్మ పండుగ చీరల తయారీ, ఆర్వీఎం యూనిఫాంల ఆర్డర్లను ఇచ్చింది. అలా అంతవరకు స్వతహాగా నడుస్తున్న నేత పరిశ్రమను, మార్కెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తెచ్చుకున్నట్లయింది. సిరిసిల్ల నేత పరిశ్రమలో మూడంచెల వ్యవస్థ ఉంది: అది ఒకటి సేట్లు, రెండు ఆసాములు, మూడు కార్మికులుగా చెప్పుకోవచ్చు. సేట్లు అంటే ధనవంతులు, ఆసాములు అంటే పవర్ లూమ్ స్థాపించుకున్న మధ్యవర్తులు. మూడోది పవర్‌లూములపై షిఫ్టుల వారీగా పని చేసే కార్మికులు. ఈ బలమైన లంకెను గమనించిన కేటీఆర్ సిరిసిల్ల పట్టణంలో 80శాతం పైగా పద్మశాలీలను చెప్పుచేతుల్లో ఉంచుకోవాలనే ఆలోచనలతో పన్నాగం పన్నారు. అప్పటికే కాటన్ పరిశ్రమ క్రమక్రమంగా కొనఊపిరికి వచ్చింది. ఇక ఒకే ఒక్క పాలిస్టర్ పరిశ్రమ మొత్తం ప్రభుత్వ ఆర్డర్లపై ఆధారపడి బతుకును కొనసాగించింది. వర్కర్‌ను ఓనర్ చేస్తామన్న తీయని నినాదాన్ని కేటీఆర్ తీసుకువచ్చారు. అది ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నది. పైగా నాటి ఆసాములందరూ కలిసి మ్యాక్స్ సంఘాల పేరిట ఏర్పడిన 140 సంఘాలను కేటీఆర్ తన వందిమాగధులైన పదిమందికి అప్పగించాడు. వీళ్లు 2017 ముందువరకు సాధారణమైన ఆసాములే. తర్వాత ప్రభుత్వార్డర్ల అనంతరం బడా సేట్లుగా ఎదిగారు. పదిమంది సరికొత్త యజమానులే మ్యాక్స్ సొసైటీల అధ్యక్ష కార్యదర్శులతో బాండ్ పేపర్ల మీద సంతకాలు తీసుకొని, వీరి దగ్గరనే చెక్‌బుక్‌లను పెట్టుకున్నారు. ప్రభుత్వం సిరిసిల్లకు ఇచ్చిన ఆర్డర్లతో మొత్తం వ్యవస్థను కేటీఆర్ అనుయాయులు ఆధీనంలోకి తీసుకున్నారు. అంటే పరోక్షంగా సిరిసిల్ల నేత పరిశ్రమ కేటీఆర్ ఆధీనంలోకి వెళ్ళిపోయింది. కరెంట్ సబ్సిడీ గాని ప్రభుత్వ చెల్లింపులు గాని సిరిసిల్ల పరిశ్రమ సమస్తం మంత్రి కేటీఆర్‌పై పూర్తిగా ఆధారపడే పరిస్థితికి దిగజారింది. మొత్తం వ్యవహారంలో 2017కు ముందు వరకు స్వతంత్రంగా పని చేసుకుంటున్న సిరిసిల్ల నేత పరిశ్రమ మార్కెట్లు క్రమంగా కుదించుకుపోయాయి. కాటన్ పరిశ్రమ క్రమంగా కుంగి కృశించి మొత్తం పాలిస్టర్ వ్యవస్థగా రూపాంతరం చెందింది. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరల చెల్లింపు జరగలేదు. కారణం కేటీఆర్ చెప్పాలి. తాజా సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కేటీఆర్ ఆశ్చర్యంగా తన పాత్ర ఏమి లేదన్నట్టు సిరిసిల్ల నేత పరిశ్రమలో సంక్షోభం ఏర్పడిందని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. నేడు ప్రభుత్వ లెక్కల ప్రకారం 23 వేల పవర్‌లూమ్స్ ఉన్నాయి. అందులో సుమారు 6వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. కేటీఆర్ ఎన్నికల కోడ్ ఉండగా ఓట్లను ఆశించి కార్మికుల ఖాతాల్లో 10శాతం యార్న్ సబ్సిడీ పేరున ఏడు శాతం ఆయా కార్మికుల బ్యాంకు అకౌంట్లలోకి నేరుగా వేశారు. ఎన్నికలలో కార్మిక వర్గం దూరమైతుందనే జంకుతో కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొని పోలేదు. సిరిసిల్లలో ప్రస్తుతం ఏర్పడిన స్థితిగతులకు మూల కారణం సేట్లు పని ఇవ్వకపోవడం. ఎందుకంటే వీళ్లు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తేనే తిరిగి పవర్‌లూమ్‌లో కండె ఆడుతుందని లేకుంటే లేదని తేల్చివేశారు. పైగా 122 మంది పెద్ద కారా?నాలు కుటీర పరిశ్రమ పేరుతో ఉన్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయని, అలా అవి అక్రమంగా 50 శాతం విద్యుత్తు సబ్సిడీని పొందుతున్నాయని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా, ఆ వినియోగదారులందరూ మొత్తం విద్యుత్ చార్జీలను సహకార విద్యుత్ సరఫరా సంఘానికి సకాలంలో చెల్లించాలని కోర్ట్ ఆదేశించింది. ఇప్పుడు పరిశ్రమ మూసివేయడానికి కరెంట్ బిల్లులు కూడా ఒక కారణం అయ్యాయి. ప్రస్తుత ప్రభుత్వం చేయవలసింది సిరిసిల్ల నేత పరిశ్రమను రెండు అంచెలుగా తీర్చిదిద్దాలి. ఆ దిశగా సిన్సియర్ అధికారులతో పునర్నిర్మాణానికి దీర్ఘకాలిక ప్రణాళికలను రచించాలి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# 26 జనవరి ఒక జాతీయ పండుగ మాత్రమేనా!

26 జనవరి అనగానే పిల్లల్లో ఒక ఆనందం. చక్కని స్కూలు డ్రెస్‌లు వేసుకొని ఉదయం 5 గం॥లకే తయారై స్కూలుకు పరిగెత్తాలని ఉత్సాహం. స్కూలు నుండి రెండు వరుసలుగా బారులు తీరి జెండాలు చేతబట్టి ఊరేగింపుగా బయలుదేరడం, 'భారత మాతాకి జై', 'భారత రాజ్యాంగానికి జై' అంటూ నినాదాలతో ఉత్సాహంగా సాగిపోతుంటారు. అందరికి ఇది చిన్ననాటి ఉత్సాహవంతమైన జ్ఞాపకం. 26 జనవరి యొక్క ప్రాధాన్యత ఏమిటో అప్పుడు అర్థం కాలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన పరిపాలన, మన న్యాయ వ్యవస్థ, మన రాజకీయ ప్రతినిధులు, చట్టసభలు ఎలా ఉండాలో పౌరుల హక్కులు, బాధ్యతలు ఏమిటో అని నిర&ణయించుకొని అమలులోకి తెచ్చుకున్న రోజు జనవరి 26, 1950. స్వేచా&ఛ సమానత్వం, ఆత్మగౌరవం, అందరికి ఒకే ఓటు, కుల వివక్ష, మత వివక్ష, ప్రాంతీయ వివక్ష, జాతుల వివక్ష మొదలైనవాటన్నిటిని తొలగించుకొని నూతన సమాజంగా రూపుదిద్దుకోవడానికి రాజ్యాంగ బద్ధంగా కఋషి చేయాలని నిర&ణయించుకున్న రోజు. అలా ఇవాళ అందరం సమస&థ హక్కులు కోరడానికి, కుల వివక్ష, వర్గ వివక్ష, వర&ణ వివక్ష, మత వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి భారత రాజ్యాంగమే పునాది. ఇలా 26 జనవరి 1950 నుండి భారత రాజ్యాంగం ఛత్రఛాయలో భారత ప్రజలు జీవిస్తున్నారు. అందువల్ల పౌరులందరు రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి. అర్థం చేసుకోవాలి. తమ హక్కులేమిటో, కర్తవ్యాలేమిటో తెలుసుకోవడం అవసరం. భారత రాజ్యాంగంలో మొత్తం 395 ఆర్టికల్స్ ఉన్నాయి. ఇందులో ప్రతి ఒక్కరికీ అవసరమైనవి సంక్షిప్తంగా పేర్కొన్నాను. ప్రభుత్వాలు ఎలా ఏర్పడుతున్నాయి, ఎలా పని చేస్తున్నాయి, ఓటు హక్కు ద్వారానే ఈ మొత్తం పరిపాలన వ్యవస్థ ఎలా నిర్దేశించబడుతున్నదో రాజ్యాంగం చదివితే తెలుస్తుంది. ప్రజా ప్రతినిధులను రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లోక్‌సభ, శాసనసభ సభ్యులను సర్పంచ్ దాక మొదలైన అందరినీ కని పెంచుతున్న తల్లిదండ్రులు పౌరులే అనే విషయం అర్థం చేసుకోవాలి.

రాజ్యాంగాన్ని మనం కరదీపికగా ఈ సమాజాన్ని సామాజిక సంస్కరణ, ఆధునిక అభివృద్ధిని, అందులో సమానమైన వాటాను సాధించుకోవడం అవసరం. అడగనిది అమ్మైనా పెట్టదు. అంగట్లో ఉన్నంత మాత్రాన అన్ని మన నోట్లోకిరావు. రాజ్యాంగంలో ఉన్నంత మాత్రాన మనకు అందుబాటులోకి రావు. మనం వాటికోసం డిమాండు చేసి, ఉద్యమించి సాధించుకున్నప్పుడే మన అందుబాటులోకి వస్తాయి.

ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలోనే మన వివేచన, దక్షత, సామర్థ్యం దాగి ఉంది. మనం ఎలాంటివారిని ఎన్నుకుంటే అలాంటి పరిపాలనే ఉంటుంది. ఎన్నికల ప్రణాళికలో ఎన్నో చెప్తారు. వాటిని ఆచరించకపోవచ్చు. అందువల్ల వాటికోసం ఉద్యమించడం అవసరం. అందుకు రాజ్యాంగంలోని హక్కులేమిటో తెలుసుకోవడం అవసరం. ప్రతి ఒక్కరికీ అవసరమైన మేరకు ఈ చిన్న పుస్తకంలో పొందుపరిచాను. బీసీ కమిషన్ ఛైర్మన్‌గా రాసిన "బీసీ నోట్‌బుక్" నుండి ముఖ్యమైన అంశాలను సంక్షిప్తీకరించి పొందుపరచడం జరిగింది.



**26 జనవరి 1950కి ముందు మనుషులందరూ సమానం కాదు**

భారత రాజ్యాంగం విశిష్ఠతను ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు సరిగ్గా గుర్తించడం లేదు. భారత రాజ్యాంగం మనుషులందరిని సమానం చేసింది. "వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్" (ప్రతి మనిషికి ఒకే విలువ. ఒకే ఓటు) అని స్థిరపర్చింది. 26 జనవరి 1950 నుంచి భారత రాజ్యాంగం ద్వారా ఇది తాత్విక భూమికగా నిలిచింది. దాంతో రాజ్యాంగబద్ధంగా మనుషులందరు సమానమయ్యారు. అంతకుముందు మనుషులందరు సమానులు కారు. విభిన్న కులాలుగా, వర్ణాలుగా, వర్గాలుగా, తెగలుగా, జాతులుగా అనేక అసమానత లకు, వివక్షతలకు, వెలివేత లకు, పీడనలకు, అణచివేతలకు గురయ్యే తత్వశాస్త్రాలు, పురాణ ఇతిహాసాలు, మనుస్మృతి, బ్రాహ్మణీయ శాస్త్రాలు, రామాయణం, మహాభారతాలు మొదలైనవి వర్ణ, కుల వ్యవస్థల అసమానతలకు పునాదిగా నిలిచాయి. వాటన్నిటిని పూర్వపక్షం చేస్తూ ఆధునిక సమాజ నిర్మాణంకోసం భారత రాజ్యాంగం ప్రపంచంలో ఒక గొప్ప రాజ్యాంగంగా ముందుకు వచ్చిన రోజు 26 జనవరి 1950.

**పరస్పర అంగీకారంతో సాధించిన విజయాలే భారత రాజ్యాంగం**

పరస్పరం అంగీకారంతో సాధించిన విజయాలే భారత రాజ్యాంగం. అందులో వాయిస్ గ్రూపుగా ఉన్నవారు, అందులో లేనివారిని కూడా పట్టించుకున్నారు. మహిళలు, బాలలు లేకపోయినప్పటికీ వారి గురించి పట్టించుకున్నారు. ఓబీసీలు బలమైన వాయిస్ ఇవ్వగలిగినవారు ఎవరూ లేకపోయినప్పటికీ అనేక ఆర్టికల్స్‌ను చేర్చి రక్షణను కల్పించారు. తర్వాత తీసుకోవాల్సిన చర్చల కోసం అవకాశమిచ్చారు. చర్యలకోసం, చట్టాలకోసం అవకాశాలిచ్చారు. అందరిని ఒప్పించిన రాజ్యాంగం అన్నింటికన్నా గొప్పది. ఆచరణలో ఉన్నది. ప్రపంచంలోని మహోన్నత తాత్వికత "వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్". "వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్" (ప్రతి మనిషికి ఒకే విలువ. ఒకే ఓటు) అనేది ఎంత గొప్ప తాత్వికతో నేను అనేక తాత్విక గ్రంథాల్లో, రచనల్లో, ప్రసంగాల్లో వివరించాను. దీన్ని బలంగా జీవితమంతా సమస్తరంగాల్లోకి విస్తరింప జేసిన దార్శనికుడు డా॥ బి.ఆర్. అంబేద్కర్. వేల యేళ్ళుగా ఎందరో తత్వవేత్తలు ఎన్నో సిద్ధాంతాలు చేశారు. వాటన్నిటి కన్నా అత్యంత వాస్తవికమైన అత్యున్నత తాత్వికత. అది రాజ్యాంగబద్ధమైంది. అన్నిటికి భూమికగా నిలిచింది. దీని ప్రాధాన్యతను బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మహిళలు గుర్తించాలి. ఇతర దేశాల్లో అనేక ఉద్యమాల తర్వాత సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించబడింది. మహిళలకు ఎంతో ఆలస్యంగా ఓటు హక్కు కల్పించారు.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం. సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పు. సమస్త అసమానతలు, వివక్షతలు, దోపిడీల నిర్మూలన. కుల నిర్మూలన, స్త్రీల సమానత్వం, స్టేట్ సోషలిజం, భూమిని, పరిశ్రమలను, బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేయడం, ప్రభుత్వ ఉద్యోగ, విద్యా రంగాలలో వెనుకబడిన సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు, విద్య ప్రాముఖ్యత, మానవీయ విలువలు, ప్రపంచ స్థాయిలో భారతదేశం పునర్నిర్మాణం. రాజ్యాంగ నిర్మాణ పరంగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ రుణం భారతజాతి తీర్చుకో లేనిదని ప్రథమ రాష్ట్రపతి డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ హిందూ సమాజంలోని కుల, మత, ఆర్థిక దోపిడీ శక్తులపాలిట విప్లవానికి ప్రతీక అని భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు.

**భారత స్వాతంత్ర్య చట్టం, 1947**

'లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళిక' భారతదేశ విభజనకు ఆధారం అని చెప్పవచ్చు. ఈ ప్రణాళిక ప్రకారం బ్రిటిషు పార్లమెంట్ భారత స్వాతంత్ర చట్టాన్ని 1947 జులై 5, ఆమోదించింది. ఇది 1947 జులై 18న బ్రిటీషు రాజరికం ఆమోదాన్ని పొందింది. ఈ చట్టం 1947 ఆగష్టు 15 నుంచి అమలులోకి వచ్చింది. భారత స్వాతంత్ర్య చట్టాన్ని పురస్కరించుకొని, ఇండియా, పాకిస్థాన్ అనే రెండు స్వతంత్ర దేశాలు అవతరించాయి. భారత రాజ్యాంగం సుదీర్ఘమైనది. భారత రాజ్యాంగంలో శాసన నిర్మాణ, పరిపాలన, ఆర్థిక సంబంధాలు కేంద్ర, రాష్ట్రాల మధ్య ఎలా ఉండాలో వివరించారు.

**భారత రాజ్యాంగం రూపకల్పన**

డా॥ బి.ఆర్. అంబేద్కర్ డ్రాఫ్ట్ కమిటీ ఛైర్మన్‌గా 1948, జనవరి నెలలో రాజ్యాంగం తొలి ముసాయిదా ప్రతి (చిత్తు ప్రతి) విడుదల అయింది. ఆ చిత్తు ముసాయిదాకు వివిధ వర్గాల నుండి, ప్రజల నుండి 7,635 సవరణలు వచ్చాయి. వాటిలో 2,473 సవరణలపై ఉప సంఘం చర్చించింది. 26-11-1949న నూతన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. తొలి రాజ్యాంగ ప్రతిపై 24-1-1950 తేదీన 284 మంది రాజ్యాంగ పరిషత్ సభ్యులు సంతకాలు చేశారు. అలా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అదే గణతంత్ర దినం అనే రిపబ్లిక్‌డే.



**బి.ఎస్. రాములు**
**సామాజిక తత్వవేత్త**
**బీసీ కమిషన్ తొలి ఛైర్మన్**

# స్వాతంత్ర్య శతాబ్దికి అభివృద్ధి భారత్

భారత్ స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి నూరు సంవత్సరాలు అవుతుంది. స్వాతంత్ర్యానంతరం మన దేశం ఎన్నో రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించినా ఇంకా అనేక రంగాలలో దిగుమతులపై ఆధారపడవలసి వస్తోంది. మన కంటే ఏడాది తర్వాత విముక్తి పొందిన చైనా ఆర్థిక, వాణిజ్య రంగాలలో ఎంతో పురోగతి సాధించి రాజకీయంగా కూడా అమెరికా వంటి అగ్రదేశంతో పోటీపడుతూ ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది. మన పాలకులు కూడా చైనాను అనతి కాలంలో అధిగమిస్తామని అంటున్నారు గానీ తయారీ రంగంలో దిగుమతులపై ఆధారపడకుండా స్వావలంబన సాధనకు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా సఫలీకృతం కాలేదు. భారత్‌లో తయారీ అనే ఆకర్షణీయమైన నినాదం ఇస్తున్నా ఆశించిన పురోగతిలేదు. ఇప్పటికీ చైనా తదితర దేశాల నుండి ఎలెక్ట్రిక్, ఎలక్ట్రానిక్, యంత్రాలు, మందులు, ఔషధాల తయారీలో వాడే పరికరాలను, పదార్థాలను దిగుమతి చేసుకుంటూనే వున్నాము. జనవరి 26న మనం 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఈ పూర్వరంగంలో 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలచాలనే సంకల్పాన్ని ఏలికలు వ్యక్తం చేశారు. సమున్నత లక్ష్యం అభినందనీయమే. అయితే అందుకు ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా వాణిజ్యం, సేద్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్భుత ప్రగతిని సాధించవలసి ఉన్నది. మన ప్రభుత్వాలు, పాలకులకు దార్శనిక దృక్పథంతో ఆర్థిక, సామాజిక అభివృద్ధి, పర్యావరణ సుస్థిరత, సమ్మిళిత సుపరిపాలన అందించడం ఎంతో ముఖ్యం. దేశ ప్రజలకు ముఖ్యంగా మహిళలు, బాలబాలికలకు సరైన పోషకాహారం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్యను అందించడం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణను కల్పించాల్సి ఉంది. పేదలు, మహిళలు, యువత, రైతులే పేద కులాలని, వారి అభ్యున్నతే లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ తరచూ వక్కాణిస్తుంటారు. అయితే వీరు గౌరవప్రదంగా జీవించగలిగే పరిస్థితులు ఉన్నాయా అనేదే ప్రశ్న. తన పదేళ్ల పాలనలో దేశంలో 25 కోట్ల మంది దారిద్ర్యరేఖను అధిగమించి మెరుగైన జీవితాలు గడుతున్నారని ప్రధాని మోడీ ప్రకటించారు. నీతిఆయోగ్ కూడా 24.82 కోట్ల మంది ప్రజలు దుర్భర జీవితాల నుండి మెరుగైన జీవిత ప్రమాణాలను సాధించినట్లు నీతిఆయోగ్ కూడా ధ్రువీకరించింది. జాతీయ బహువిధ దారిద్ర్య సూచిక, ఎన్ఎంపిఐ ఆధారంగా ఈ గణన జరిగింది. యుయుఎన్‌డిపి దారిద్ర్య గణనలో ప్రజారోగ్యం, పౌష్టికాహారం, శిశుమరణాలు, విద్య, పాఠశాల ఎన్నేళ్ళు చదివారు, హాజరు ఎలా వున్నది? వంటగ్యాస్, పారిశుద్ధ్యం, మంచినీరు, గృహవసతి, ఆస్తుల వంటి జీవన ప్రమాణాల ఆధారంగా వారు దారిద్ర్య రేఖను దాటారా లేదా అని నిర్ధారిస్తారు. నీతిఆయోగ్ బహుముఖ దారిద్ర్య సూచికల ఎన్ఎంపిఐ మేరకు తల్లుల ఆరోగ్యం, వారికి బ్యాంకు ఖాతాలున్నాయా లేదా అనే మరో రెండు అంశాలను చేర్చి, 12 అంశాల ప్రాతిపదికగా దారిద్ర్యాన్ని గణిస్తారు. సంప్రదాయకంగా గృహస్థుల ఆదాయం, వినియోగం ప్రాతిపదికగా జరిగే దారిద్ర్య గణన కంటే ఎన్ఎంపిఐ పద్ధతి మెరుగైనదని నీతిఆయోగ్ భావిస్తున్నది. ఆదాయం, వినియోగం ప్రాతిపదిక కంటే ఈ 12 సూచికల ఆధారంగా దారిద్ర్యాన్ని మదింపు పద్ధతి అనేది విస్తృత ప్రజా బాహుళ్యపు స్థితిగతులను మెరుగుపరచగలిగితే అదే పద్ధతి మేలనే అభిప్రాయాలున్నాయి. ఇది ప్రధానంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చేసే ఖర్చు లేదా పెట్టుబడిపై ఆధారపడి వుంటుంది. అయితే కుటుంబాల ఆదాయం ఎంత అనేదీ ముఖ్యమైనదే. మరుగుదొడ్ల వంటి పారిశుధ్య సౌకర్యాలు, పిల్లలు పాఠశాలలకు వెళ్ళడం, ఆ కుటుంబాలకు బ్యాంకు ఖాతా ఉండటమూ ముఖ్యమే. నాణ్యమైన విద్యాసౌకర్యాలు లేకుంటే పిల్లలను పాఠశాలలకు పంపడం వల్ల ఆశించిన లక్ష్యం నెరవేరదు. నాణ్యత లేని విద్యా వ్యవస్థ నిరుద్యోగుల సంఖ్య పెంచుతుందే తప్ప ప్రయోజనం లేదు. అల్పాదాయ వర్గాలకు బతుకే కష్టమైనప్పుడు పొదుపు చేయగల మిగులు ఆదాయం లేకుండా బ్యాంకు ఖాతాలు ఉన్నా ఉపయోగం లేదు. కాగా విద్య, ఆరోగ్యం, వంటగ్యాస్ వంటి సౌకర్యాల కల్పన ద్వారా అమలు చేసే అభివృద్ధి నమూనా వల్ల ప్రజల ఆదాయాలు, జీవన నాణ్యత మెరుగుపడుతుందా అనేది మరో అంశం. ప్రజల ఆదాయ స్థాయిలను బట్టి దారిద్ర్య స్థాయిని లెక్కించే పద్ధతి బదులు దారిద్ర్యరేఖను అధిగమించిన వారి సంఖ్యను ఎక్కువ చేసి చూపడానికే ప్రభుత్వమే ఎన్ఎంపిఐ పద్ధతిని తీసుకొచ్చిందనే విమర్శలు గమనార్హం.

## తాహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం



కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : బద్వేలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బద్వేల్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది బద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎమ్మార్వో గారికి ఇచ్చి విశ్రాంత ఉద్యోగుల సమస్యల సాధనకై రాష్ట్ర సంఘ పిలుపుమేరకు ఎమ్మార్వో గారికి సమస్యల సాధన కోసం ప్రభుత్వ.

## ఘనంగా ఓటరు దినోత్సవం నిర్వహించిన ఆర్డిఓ సాయిబాబు



నందిగామ జనవరి 25 ప్రజా పాలన ప్రతినిధి జనవరి 25 ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానికఆర్డి ఓ కార్యాలయంలో ఓటర్ దినోత్సవ వేడుకలు ఆర్డిఓ పి సాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్లు ఘ నంగా ఆయన సన్మానించారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఓటు యొక్క విలువను గురించి ప్ర జలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్

- సత్ సంకల్పంతోనే అభివృద్ధి లక్ష్యాలు సాధన
- కేంద్ర మంత్రి మురళీధరన్
- విశాఖ వేదికగా వికసిత్ భారత్ యాత్రకు శ్రీకారం

విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి:

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయం, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారి, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగస్వామ్యం కావాలని, అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని కేంద్ర విదేశాంగశాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి వి.మురళీధరన్ పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రయోజనాలు అందిస్తోందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విశాఖ వేదికగా బుధవారం ఆయన జివిఎంసి పరిధిలోని 59వ వార్డులో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. 2022 ఆగష్టు 15నాటికి భారత దేశానికి స్వాతంత్రం సిద్ధంచి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ తప్పక నిలుస్తుందన్నారు. ఈ కలను నిజం చేసేందుకు అందరం కలిసికట్టుగా సహకరించాల్సి ఉందని, అన్ని వర్గాల వారు భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 2014 తరువాత రోడ్లు, రైల్వే వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని, భారత దేశం ఒకప్పుడు ఆహారాన్ని దిగుమతి చేసే స్థాయి నుండి ఇప్పుడు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందిందని, ప్రపంచంలోనే కరోనా వ్యాప్తిని అదుపు చేయుటకు కోవిడ్ టీకాను భారత దేశం తయారు చేసి 147 కోట్ల జనాభాకు ఉచితంగా అందించడమే కాకుండా 100 దేశాలకు సరఫరా చేయడం దేశానికి ఎంతో గర్వ కారణమన్నారు. ప్రస్తుత కాలంలో ఆధునిక పరికరాలకు అనుగుణంగా ఆప్టికల్ కేబుల్ ఫైబర్ నెట్ వర్క్ ఆరు లక్షల కిలోమీటర్లకు విస్తరించడం జరిగిందన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ వికసించిన భారత్ దేశం కోసం అభివృద్ధి దిశగా సంకల్పం తీసుకోవాలని, ఇప్పటికే 11 కోట్ల మందికి ఉజ్వల పథకం క్రింద 7 వేల రూపాయల విలువ చేసే ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించామన్నారు. బ్యాంకుల ద్వారా జీవన్ జ్యోతి భీమా యోజన పథకం కింద ఏడాదికి 20 రూపాయలు చొప్పున చెల్లించిన వారికి రెండు లక్షల రూపాయలు భీమ సౌకర్యం 16 వేల కోట్ల మందికి అందజేయడం జరిగిందన్నారు. 10 వేల మంది చిరు వ్యాపారులకు స్వా నిధి పథకం కింద ఋణ సౌకర్యం, 80 కోట్ల జనాభాకు 5 సంవత్సరాల వరకు ఉచిత బియ్యం అందించడం జరుగుతుందన్నారు. అనంతం జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందినా దేశంగా సంకల్పమే వికసిత భారత్ యాత్రను ప్రధాన మంత్రి ప్రారంభించారన్నారు.



విశాఖ నగరంలో 40 రోజుల నుండి 66 సంకల్ప యాత్ర కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమలో బిజెపి నాయకులు కాశి విశ్వనాథ రాజు, పూర్వ ఎంఎల్ సి పి.వి.ఎన్.మాధవ్, జివిఎంసి అదనపు కమీషనర్ ఎస్ ఎస్ వర్మ, జోనల్ కమీషనర్ కృష్ణ పిడి (యుసిడి) కె.వి.పాపు నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ తారా ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## వంతెన మరమత్తులు పనులు సొంత నిధులతో చేయిస్తా: ఏసురత్నం



గోకవరం ప్రజా పలన జనవరి 25గోకవరం రాణా సెంటర్ వద్ద గల వంతెన మరమ్మత్తు పనులు తన సొంత నిధులతో చేయిస్తానని గోకవరం ఎంపీటీసీ ఊనుకూరి అసిరమ్మ ఏసురత్నం అన్నారు. గోకవరంలో ఫారెస్ట్ తన సెంటర్ వద్ద గల పురాతనమైన వంతెన ఇరువైపులా రైలింగ్ ఊడిపోవడంతో గురువారం ఎంపీటీసీ ఏసురత్నం వంతెన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వంతెన శిథిలావస్థకు చేరుకుందని ఈ వంతెన మీద ప్రయాణం ప్రమాదకరంగా మారిందని ఆర్ అండ్ బి అధికారులు ఈ వంతెన పనులు చేయడంలో జాప్యం చేస్తున్నారని కావున ఈ వంతెన మరామత్తు పనులను తన సొంత నిధులతో చేయిస్తానని ఎంపీటీసీ ఊనుకూరి అసిరమ్మ యేసురత్నం తెలిపారు.

## వేద స్కాన్ సెంటర్‌లో క్వాలిటీ స్కాన్ సర్జరీలు



గోకవరం ప్రజా పాలన జనవరి 25: వేద స్కాన్ సెంటర్‌లో క్వాలిటీ స్కాన్ సర్జరీలు చేస్తున్నట్టు ప్రముఖ వెన్నుముక వైద్య నిపుణులు డాక్టర్ తేజోఫణీంద్ర అన్నారు. మండల కేంద్రమైన గోకవరంలో పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం రాజమహేంద్రవరంకు చెందిన వేద స్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ కొమరం శ్రావణి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పులపర్తి బుజ్జి, కార్యదర్శి టంకాల శ్రీనివాస్‌రావులు ప్రారంభించారు. వైద్య శిబిరంలో తేజోఫణీంద్ర పాల్గొని వైద్య సేవలందించారు. సుమారు 90 మందిని పరీక్షించి ఉచితంగా ఎముక సాంద్రత కొలిచే పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సుమారు 80 శాతం జనాభా జీవితంలో వెన్నుముక సమస్యతో బాధపడుతున్నారన్నారు. ఆ సమయంలో సరైన చికిత్స తీసుకోవడం ద్వారా మంచి జీవనం సాగించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజర్ పివి పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండరు నోటీసు నెం. DRM/Works/BZA/03/2024, తేది : 23.01.2024 PUB/0072

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు ఈ క్రింది సంతకందారు క్రింద తెలిపిన పనుల కొరకు ఒక్కొక్కదానికి తెలిపిన తేదీన 15.00 గంటల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**క్ర.సం.01 టెండరు నెం.:** E-05-East-BZA-2024, **పని వివరములు- పని పేరు :** ADEN/BVRM సెక్షన్ : ADEN/BVRM సెక్షన్‌లో TNKU & MTM వద్ద P.Way ఆఫీసుల కొరకు స్టోర్ షెడ్ల ప్రతిపాదన. **కాలపరిమితి :** 09 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ :** రూ. 1,04,29,385.55, **ధరావత్తు సొమ్ము :** రూ.2,02,200/- **ముగింపు తేది :** 12.02.2024.

**క్ర.సం.02 టెండరు నెం.:** E-06-East-BZA-2024, **పని వివరములు- పని పేరు :** ELS/BZA - సివిల్ సబ్జెక్ట్ & త్రీ ఫేజ్-లోకోమోటివ్‌ల (WAP7 & WAG9) నిర్వహణ కొరకు మౌలిక వసతుల సదుపాయముల ఏర్పాటు : E5 సెక్షన్, ఎలక్ట్రిక్ ల్యాబ్ (ఎయిర్ కండిషన్డ్) & E8 సెక్షన్ (ఎయిర్ కండిషన్డ్)ల వసతి కొరకు NS స్టోర్ల పార్టిషనింగ్, NS స్టోర్ల బిల్డింగ్‌లలో నూతన ఎలక్ట్రికల్ ల్యాబ్ ఏర్పాటు మరియు ప్రస్తుతమున్న నిర్మాణములలో వర్షపు నీటిని అరికట్టుటకు పునరుద్ధరణ. **కాలపరిమితి :** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ :** రూ. 1,14,55,663.25, **ధరావత్తు సొమ్ము :** రూ.2,07,300/-, **ముగింపు తేది :** 12.02.2024.

**క్ర.సం.03 టెండరు నెం.:** E-01-Central-2024, **పని వివరములు- పని పేరు :** BZA - డివిజన్ : GDR - BZA సెక్షన్ : ADEN / బాపట్ల సబ్ డివిజన్‌లో SSE/P.Way /BPP, NDO & TEL సెక్షన్‌లలో రక్షణ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు. **కాలపరిమితి :** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ :** రూ. 6,92,33,109.12, **ధరావత్తు సొమ్ము :** రూ.4,96,200/-, **ముగింపు తేది :** 16.02.2024.

**క్ర.సం.04 టెండరు నెం.:** E-02-Central-2024, **పని వివరములు- పని పేరు :** BZA - డివిజన్ : BZA- VSKP సెక్షన్ : ADEN / ఏలూరు సబ్ డివిజన్‌లో SSE/ P.Way/ NZD & EE సెక్షన్‌లలో రక్షణ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు. **కాలపరిమితి :** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ :** రూ. 3,44,51,015, **ధరావత్తు సొమ్ము :** రూ.3,22,300/-, **ముగింపు తేది :** 16.02.2024.

1) ఔత్సాహిక టెండరుదారులు టెండరులోని ఏవైనా మార్పులు/ సవరణల కొరకు టెండరు ముగింపు తేదికి పూర్వమే వెబ్‌సైట్ : www.ireps.gov.in ను సందర్శించవల్సిందిగా కోరడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

A0086


తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


## తెదేపా బూత్ ఇన్చార్జులు ఎన్నికలకు సిద్ధం కావాలి



భీమవరం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ తెదేపా క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం భీమవరంలోని జిల్లా తెదేపా కార్యాలయంలో గురువారం క్లస్టర్ల వారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ ద్వారా ప్రజలలో మంచి స్పందన వచ్చిందని ఎన్నికల కమిషన్ విడుదల చేసిన నూతన ఓటర్ల జాబితాలను బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు తనిఖీచేసి ఓటు కోల్పోయిన వారికి ఆన్లైన్లో ఓటు దరఖాస్తు నమోదు చేయించాలని దొంగ ఓట్లను గుర్తించి సంబంధిత ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. నియోజక వర్గంలోని 235 బూత్ లలో ప్రతి 60 మంది ఓటర్లకు కుటుంబ సాధికారక సారథులను నియమించి త్వరితగతి న జాబితాను అందించాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులకు భవిష్యత్తుగ్యారెంటీ, కుటుంబ సాధికారిక సారథుల నియామకం, ఓటర్ల జాబితా పరిశీలన, మై టిడిపి యాప్లపై అవగాహన కల్పించారు. ఈసమావేశంలో ట్రైనర్లు సిరా బాలాజీ, బాలం దుర్గాప్రసాద్, దొంగ పద్మా రావు, జక్కం బాలాజీ, ఉప్పులూరి చంద్రశేఖర్, మరపట్ల శ్యాంబాబు, పూడి నాగరాజు, క్లస్టర్ ఇన్చార్జులు మెరగాని నారాయణమ్మ, వీరవల్లి చంద్రశేఖర్, యరకరాజు గోపాల కృష్ణరాజు, కౌరు పృధ్వీశంకర్, బొడ్డు మోహన్, పామర్తి వెంకటరామయ్య, భూపతిరాజు బుజ్జిరాజు, మెంటే గోపి, ఎండి నౌషాద్, ఎద్దు ఏసుపాదం, మండల, అధ్యక్ష కార్య దర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రేవు వెంకన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, ఐటీడీపీ ట్రైనర్లు యూనిట్, బూత్ ఇన్చార్జిలుపాల్గొన్నారు.

## భువనేశ్వరిని కలిసిన డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం, జనవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి రాజోలు నియోజకవర్గంలోని శివకోడులో నారా భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్యలక్ష్మి వెంట తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు బోరా చిన్నాయమ్మ, చల్లా పద్మావతి, బొమ్మిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

## ప్రజా పాలన స్నేహ టీవీ క్యాలెండర్ ను ఆవిష్కరించి న పరిటాల రాము యద్దనపూడి ఆనంద జ్యోత్స్న




కంచికచర్ల జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి 2024 సంవత్సరపు ప్రజాపాలన స్నేహ టీవీ క్యాలెండర్ ను వైసీపీ నాయకులు పరిటాల రాము పరిటాల గ్రామ స ర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న లు ఆవిష్క రించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన దినపత్రిక వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డా నికి ముందుంటుందని ఉన్న విషయాలు ఉన్నట్లుగా ప్రజలకి చేరవేయటంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని వారు పేర్కొన్నారు సమాజంలో జరిగే పలు సమస్య లపై ప్రజాపాలన దినపత్రిక వార్త కథనాలతో తెలియ జేస్తూ సమస్యలను పరిష్కరించే దిశలో దిగ్విజయం గా కొనసాగుతూ నాయకులకు అధికారులకు దిక్సూ చిగా పనిచేస్తుందని కొనియాడారు. పత్రికా యాజమా న్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారుఇదే విధమైన వరవడి కొనసాగించి అ భివృద్ధి పథంలోకి రావాలనివారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ప్రతినిధిముప్పాళ్ల రాజు తదిత రులు పాల్గొన్నారు

# పార్టీలు మారిన వారికి చుక్కలే..!

విజయవాడ, జనవరి 25, ప్రజాపాలన ప్రతినిధి : పార్టీలు మార్చడం ఇప్పుడు చాలా మందికి ఫ్యాషన్ అయిపోయింది. తమను గెలిపించిన ప్రజల అభిమతానికి వ్యతిరేకంగా అనేక మంది అధికారంలో ఉన్న పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. ఐదేళ్లలో పెత్తనం కోసం.. లేకుంటే సంపాదన కోసం... రాజకీయ జీవితాన్నే పణంగా పెట్టుకుంటున్నారు. ఇందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీల్లో ఇతే తంతు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేలుగా గెలిచి అప్పట్లో అధికార బీఆర్ఎస్ లో చేరిన వాళ్లను మళ్లీ ప్రజలు వారి ఫేస్ లను కూడా చూసేందుకు ఇష్టపడటం లేదు. దీంతో అనేక మంది ఐదేళ్ల పాటు మాజీలుగానే మిగిలిపోవాల్సి వచ్చింది. గతంలో పార్టీ మారిన వాళ్ల అడ్రస్ గల్లంతయింది. వాళ్లు ఇప్పుడు ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థి?తి. ఎవరో ఇద్దరో, ముగ్గురో తప్ప అత్యధిక శాతం మంది జెండా మార్చిన వాళ్లను మాత్రం జనం పీకి పక్కన పెట్టేశారు. ఆంధ్రప్రదేశ్ లోనూ అంతే. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. పైగా మెజారిటీకి ఇబ్బంది ఏమీ లేదు. కానీ కేవలం అధికారం కోసం అప్పట్లో చంద్రబాబు పాలన చాలా బాగుందని పొగుడుతూ దాదాపు 23 మంది ఎమ్మెల్యేలు అప్పటి ప్రతిపక్ష వైసీపీ నుంచి జంప్ అయ్యారు. వీరిలో నలుగురు మంత్రులుగా కూడా నాడు నియమితులయ్యారు. అయితే ఆ తర్వాత మాత్రం వారిలో చాలా మంది ఫేడ్ అవుట్ అయ్యారు. పార్టీ మారిన వారిలో 2019 ఎన్నికల్లో చాలా మందికి సీటు దక్కకపోగా, దక్కిన వారిలో ఒకే ఒక్కరు మళ్లీ గెలిచారు. ఆయనే అద్దంకి నియోజకవర్గం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్. ఆయన తప్పించి 23 మంది ఎమ్మెల్యేలలో ఎవరూ మళ్లీ గెలవలేదు. అందులో ఇద్దరు మరణించారు. భూమా నాగిరెడ్డి గుండెపోటుతో మరణించగా, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావును మావోయిస్టులు చంపేశారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో వారి వారసులు కూడా గెలవలేదు. అంటే పార్టీ మారిన వాళ్లను జనం ఆదరించరన్న విషయం బాగా అర్థమయింది. అయితే గత ఎన్నికల్లో ఓటమి పాలయి ఐదేళ్ల పాటు రాజకీయంగా దూరంగా ఉన్నవారు కొందరైతే అసలు సీటు దక్కని వారు కూడా అనేక మంది ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి వీరిలో ఎక్కువ మందికి సీటు దక్కే అవకాశాలు కూడా లేవు. అంటే పార్టీ మారి తమ రాజకీయ గొయ్యిని తావే తవ్వుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నియోజకవర్గాలలో కుటుంబ నేపథ్యం కలిగి, కొద్దో గొప్పో ఆర్థికంగా బలం కలిగిన నేతలు మాత్రం కొంత నిలదొక్కుకుంటున్నారు. ఇక 2019 ఎన్నికల తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీకి గత ఎన్నికల్లో కేవలం 23 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచారు. వారిలో నలుగురు పార్టీలు మారారు. వీరిలో ఒకరికి ఇప్పటికే టిక్కెట్ ను వైసీపీ అధినాయకత్వం టిక్కెట్ ను నిరాకరించింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలిచిన మద్దాలి గిరి, చీరాల నుంచి గెలిచిన కరణం బలరాం, విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచిన వానుపల్లి గణేష్ కుమార్, గన్నవరం నుంచి గెలిచిన వల్లభనేని వంశీలు వైసీపీకి మద్దతుదారులుగా నిలిచారు. అయితే వీరిలో మద్దాలి గిరికి టిక్కెట్ నో చెప్పింది. మిగిలిన ముగ్గురిలో టిక్కెట్ ఇచ్చినా ఎంత మంది గెలుస్తారన్నది సందేహంగానే కనపడుతుంది. అందుకే పార్టీ మారిన నేతలకు ఇది ఒక హెచ్చరిక అని రాజకీయ విశ్లేషకులు కూడా చెబుతున్నారు. మరి జంప్ జిలానీలు జర జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు.

2014లో వైసీపీ నుంచి టీడీపీలోకి...

01, సుజయకృష?ణ రంగారావు – బొబ్బిలి
02. అఖిలప్రియ – ఆళ్లగడ్డ
03. అమర్నాథ్ రెడ్డి – పలమనేరు
04. ఆదినారాయణ రెడ్డి – జమ్మలమడుగు
05. జ్యోతుల నెహ్రూ – జగ్గంపేట
06. వరుపుల సుబ్బారావు – ప్రత్తిపాడు
07. వంతల రాజేశ్వరి – రంపచోడవరం
08. గిడ్డి ఈశ్వరి – పాడేరు
09. జలీల్ ఖాన్ – విజయవాడ పశ్చిమ
10. ఉప్పులేటి కల్పన – పామర్రు
11. పాశం సునీల్ కుమార్ – గూడూరు
12. పోతుల రామారావు – కందుకూరు
13. పాలపర్తి డేవిడ్ రాజు – యర్రగొండపాలెం
14. అశోక్ రెడ్డి – గిద్దలూరు
15. గొట్టిపాటి రవికుమార్ – అద్దంకి
16. కలమట వెంకటరమణ – పాతపట్నం
17. చాంద్ భాషా – కదిరి
18. కోడుమూరు – మణిగాంధీ
19. బుడ్డా రాజశేఖర్ రెడ్డి – శ్రీశైలం
20. ఎస్వీ మోహన్ రెడ్డి – కర్నూలు
21. జయరాములు – బద్వేలు
22. భూమా నాగిరెడ్డి – నంద్యాల
23. కిడారి సర్వేశ్వరరావు – అరకు

2019 నుంచి టీడీపీ నుంచి వైసీపీలోకి

01. కరణం బలరాం – చీరాల
02. వల్లభనేని వంశీ – గన్నవరం
03. మద్దాలి గిరి – గుంటూరు తూర్పు
04 – వాసుపల్లి గణేష్ – విశాఖ పశ్చిమ

## "బాలాజీనగర్ నీటి యిక్కట్లు" తీర్చిన అధికారులు



గుడ్లవల్లేరు జనవరి 25 (ప్రజాపాలన) : గుడ్లవల్లేరు మండలం కూరాడ గ్రామంలోని బాలాజీనగర్ వాసుల నీటి యిక్కట్లు పరిష్కరించి, కుళాయి నీరు సరఫరా చేసినట్లు కూరాడ గ్రేడ్–5 పంచాయతీ కార్యదర్శి షేక్ కరీముల్లా తెలిపారు. "బాలాజీనగర్ వాసుల నీటి యిక్కట్లు" పై జనవరి 21న ప్రజాపాలనలో కథనం వెలువడిన సంగతి విదితమే. దీనిపై కూరాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులో లేరు. దీంతో గుడ్లవల్లేరు మండల పంచాయతీరాజ్ విస్తరణాధికారి వి.దిలీప్ కుమార్ వివరణకోరగా ఈ రోజే సమస్య నా దృష్టికి వచ్చిందని, త్వరలోనే పరిష్కరిస్తామన్న స్పందనను ప్రజాపాలనకు తెలిపారు. ప్రజాపాలన కథనంపై స్పందించిన ఇవోపిఆర్డీ దిలీప్ కుమార్ ఆదేశాలతో కూరాడ గ్రామ గ్రేడ్–5 కార్యదర్శి కరీముల్లా మరియు నీటి సరఫరా సిబ్బంది గత మూడు రోజులుగా శ్రమించి, బోర్ పాయింట్ వద్ద, పైపులైన్లలోని యిబ్బందులు తొలగించి బుధవారం రాత్రికి బాలాజీనగర్ కు నీటిని సరఫరా చేయగలిగారు. దీనిపై కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ ప్రస్తుతం విడతల వారీగా ఉదయం బాలాజీనగర్, సాయంత్రం లాకుదిగువ ప్రాంతానికి నీటి సరఫరా చేస్తున్నామని, అలాగే బోరు పాయింట్ల వద్దవున్న కొద్దిపాటి సమస్యను రాబోయే రెండు రోజుల్లో పరిష్కరించి లాకుదిగువ, బాలాజీనగర్ లకు రెండుపూటలా సంపూర్ణంగా నీటి సరఫరా చేస్తామని తెలిపారు. నీటి యిక్కట్లు కొంతమేర పరిష్కరించబడడంతో బాలాజీనగర్ వాసులు, మహిళలు సంతోషిస్తూ, అధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, లాకుదిగువ, బాలాజీ నగర్ ప్రాంతాలకు ప్రత్యేకంగా రక్షిత మంచినీటి పథకాన్ని నిర్మించవలసిన ఆవశ్యకత వుందన్న విషయాన్ని అధికారులకు, ప్రజాప్రతినిధులకు గుర్తుచేసారు. అదేవిధంగా పైపులైన్ల వాల్వులను యిష్టానుసారం నిర్వహణ చేసుకుంటూ వారే ఆప్రాంతాలకు నీటిని మళ్ళించేసుకుంటున్నారన్న విషయం దృష్టికి రావడంతో వాల్వుల వద్ద భద్రతా చర్యలు చేపట్టి, నీటి సరఫరాలో యిబ్బందులు పునరావృతం కాకుండా చూస్తామని కార్యదర్శి షేక్ కరీముల్లా తెలిపారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి: మం డలపరిధిలో తిరుమలగిరి గ్రామంలోని ప్రముఖ పు ణ్యక్షేత్రం స్వయంభు వల్మీకోద్భవ శ్రీ వేంకటేశ్వర స్వా మి వారి దేవస్థాన ఛైర్మన్ గా కొమరగిరి రవీంద్ర భర ద్వాజ్ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలయ ఆవరణం నందు అట్టహాసంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవి ప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొ న్నారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పాలక మండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి నిరం తరం కృషి చేయాలని సూచించారు. సభ్యులందరూ కలిసికట్టుగా మంచి నిర్ణయాలు తీసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్నారు. ఛైర్మన్ గా నియమితులైన కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ దే వా లయానికి మరింత ఆధ్యాత్మిక శోభ తీసుకురావాలని చెప్పారు. ఇప్పటికే ఈ దేవస్థానం చుట్టూ గిరిప్రదక్షిణ పునఃప్రారంభంతో పాటు, పంచాయతీ రాజ్ నిధులు రూ. 80 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, సుమారు రూ. 20 లక్షలతో ఘాట్ రోడ్డు నందు రెండు షాపులు, కొండ కింది భాగంలో క్యాంటీన్, బాలాజీ సత్రం నందు రూ. 5లక్షలతో షెడ్డు, రూ.2 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వి వరించారు. అలాగే మరొక పుణ్యక్షేత్రమైన పెనుగం చిప్రోలు ఆలయాన్ని కూడా రూ. 14 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. డార్మిటరీ, కేశఖండన శాల, క ళ్యాణ మండపాలు, ప్రహరీ, డ్రైనేజీ తదితర అభివృ ద్ధి పనులు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్నీ దేవాలయాలను అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక శోభ తీసుకురానున్నట్లు తెలిపారు.

## కొండాలమ్మ ఆలయంలో చండీ హెూమం



గుడ్లవల్లేరు జనవరి 25 (ప్రజాపాలన) : కృష్ణాజిల్లా, గుడ్లవలేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం లో పుష్య మాస పౌర్ణమి సందర్భంగా శ్రీఅమ్మవారి సన్నిధిలో "చండి హెూమం" నిర్వహించారు. ఈ కార్యక్రమములో శ్రీ కొండాఉ దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ శేషం వీర వెంకట కృష్ణ మూర్తి దంపతులు మరియు సభ్యులు కొమ్మనబోయిన రవిశంకర్ దంపతులు, బాడిగ లీలా సౌజన్య పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ కానూరి సురేష్ బాబు తెలియజేసినారు.

## ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో రూ. 19,100 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి

నిర్భయవార్త ప్రతినిధి: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తర్ ప్రదేశ్‌లోని బులంద్‌షర్‌లో 19,100 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు రైలు, రోడ్డు, చమురు మరియు గ్యాస్ మరియు పట్టణ అభివృద్ధి గృహనిర్మాణం వంటి అనేక ముఖ్యమైన రంగాలకు సంబంధించినవి. సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి బులంద్‌షహర్ ముఖ్యంగా భారీ సంఖ్యలో హాజరైన తల్లులు మరియు సోదరీమణులు మరియు ప్రజలు చూపిన ఆప్యాయతకు, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేసారు. జనవరి 22వ తేదీన శ్రీరాముని దర్శనం చేసుకున్నందుకు మరియు నేటి సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రజల సమక్షంలో తనకు లభించిన అదృష్టానికి శ్రీ మోదీ ధన్యవాదాలు తెలిపారు. రైల్వే, హైవే, పెట్రోలియం పైప్‌లైన్, నీరు, మురుగునీరు, వైద్య కళాశాల మరియు పారిశ్రామిక టౌన్‌షిప్ రంగాలలో 19,000 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన ఈనాటి అభివృద్ధి ప్రాజెక్టులకు బులంద్‌షహర్ మరియు మొత్తం పశ్చిమ ఉత్తర ప్రదేశ్ ప్రజలను ఆయన అభినందించారు. యమునా, రామ్ గంగా నదుల పరిశుభ్రత కార్యక్రమాలకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రామ్ కాజ్ మరియు రాష్ట్ర కాజ్ (రామ్ పని మరియు దేశం యొక్క పని) రెండింటికీ తన జీవితాన్ని అంకితం చేసిన కళ్యాణ్ సింగ్ వంటి కుమారుడిని ఈ ప్రాంతం జాతికి అందించిందని ప్రధాన మంత్రి అన్నారు. అయోధ్య ధామ్‌లో శ్రీ కళ్యాణ్ సింగ్ మరియు ఆయన వంటి వారి కలను దేశం నెరవేర్చినందుకు ప్రధాన మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. "బలమైన దేశం మరియు నిజమైన సామాజిక న్యాయం గురించి ఆయన కలలను సాకారం చేసుకోవడానికి మనం మరింత వేగం పుంజుకోవాలి" అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాన మంత్రి అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ , 'రాష్ట్ర ప్రతిష్ఠ'కి ప్రాధాన్యతనిచ్చి, దానిని కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని ఉద్ఘాటించారు. శ్రీ మోదీ 2047 నాటికి భారతదేశాన్ని విక్షిత్ భారత్‌గా మార్చాలనే ప్రభుత్వ సంకల్పాన్ని హైలైట్ చేస్తూ "దేవ్ నుండి దేశ్ మరియు రాముని రాష్ట్రానికి మనం ధైర్యవంతం చేయాలి". అని అన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించడం గురించి మాట్లాడుతూ, స్ఫూర్తితో పాటు అవసరమైన అన్ని వనరులను సేకరించాలని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. సబ్కా ప్రయాస్ యొక్క "విక్షిత్ భారత్ ఏర్పాటుకు ఉత్తరప్రదేశ్ యొక్క వేగవంతమైన అభివృద్ధి అత్యవసరం", వ్యవసాయం, సైన్స్, విద్య, పరిశ్రమలు మరియు ఎంటర్‌ప్రైజ్ రంగాలను పునరుజ్జీవింప జేయవలసిన అవసరాన్ని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "ఈ దిశలో ఈ రోజు ఒక పెద్ద అడుగు" అన్నారాయన. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అభివృద్ధిలో ప్రాంతీయ అసమతుల్యతను ప్రస్తావిస్తూ, అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ నిర్లక్ష్యం చేయబడిందని ప్రధాని అన్నారు. 'పాలకుల' మనస్తత్వం, అధికారం కోసం సామాజిక విభజనలను రెచ్చగొట్టడం వల్ల రాష్ట్రానికి, దేశానికి భారీ నష్టం వాటిల్లిందని ప్రధాని విమర్శించారు. "దేశంలోని అతిపెద్ద రాష్ట్రం బలహీనంగా ఉంటే, దేశం ఎలా బలంగా ఉండేది?", అని ప్రధాన మంత్రి ప్రశ్నించారు. 2017లో ఉత్తరప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో, పాత సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్రం కొత్త మార్గాలను కనుగొందని, ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చిందని, నేటి సందర్భం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ప్రధాని నొక్కి చెప్పారు. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఇటీవలి పరిణామాలకు ఉదాహరణలను ఇస్తూ, భారతదేశంలోని రెండు రక్షణ కారిడార్‌లలో ఒకదానిని అభివృద్ధి చేయడం మరియు అనేక కొత్త జాతీయ రహదారుల ఏర్పాటు గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఆధునిక ఎక్స్ ప్రెస్ వేల ద్వారా యుపిలోని అన్ని ప్రాంతాలకు అనుసంధాన్ని పెంచడం, మొదటి నమో భారత్ రైలు ప్రాజెక్ట్ ప్రారంభం, అనేక నగరాల్లో మెట్రో అనుసంధానం మరియు రాష్ట్రం తూర్పు మరియు పశ్చిమ అంకితమైన ఫ్రైట్ కారిడార్‌లకు కేంద్రంగా మారడంపై ఆయన ప్రభుత్వం నొక్కిచెప్పారు. "ఈ అభివృద్ధి ప్రాజెక్టులు రాబోయే శతాబ్దాలపాటు ప్రభావవంతంగా ఉంటాయి" అని ఆయన నొక్కిచెప్పారు. జేవార్ విమానాశ్రయం ను పూర్తి చేయడంతో ఈ ప్రాంతం కొత్త బలాన్ని మరియు శక్తిని కనుగొంటుందని ప్రధాని మోదీ అన్నారు.

## పరమపదించిన తెలుగుతేజం కానూరి ఉమాశంకర్ చౌదరి



గుడ్లవల్లేరు జనవరి 25 (ప్రజాపాలన) : గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామ పంచాయితీని ప్రగతి పథంలో నడిపి, చీకట్లో మగ్గుతున్న బడుగు బలహీన వర్గాలకు వెలుగులు పంచిన కానూరి శివాజీ తనయులు, 15 ఏళ్ళు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గణనీయ సేవలు అందించిన కానూరి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి సహెూదరులు తెలుగు తేజం కానూరి ఉమా శంకర్ చౌదరి గురువారం పరమపదించారు. బడుగు బలహీన వర్గాల పాలిట ఆశాజ్యోతిగా నిలిచిన కానూరి వారసుడు ఉమాశంకర్ చౌదరి మరణం వడ్లమన్నాడు ప్రాంత వాసులను కలచి వేసిందంటూ మండల పరిషత్ మాజీఉపాధ్యక్షులు బెల్లంకొండ ఏడుకొండలు, తదితర టిడిపి శ్రేణులు బాధాతప్త హృదయాలతో నివాళులు అర్పిస్తూ, కానూరి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం యనమలకుదురు నందు మంగళవారం ఉదయం 11 గంటలకు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరి బాబు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణు లకు రాజకీయ పార్టీ లు వారి జనాభా ప్రాతిపదికన వారికి రాజకీయ అవకాశాలు కల్పించాలని అలా కల్పించిన పార్టీలకి నాయిా బ్రాహ్మణులు మద్దతుగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల ఎలమందరావు ఆకునూరు సుబ్బారావు నవీన్ మహేష్ కేశనకుర్తి ఈశ్వరరావు ఎడ్లపల్లి కిషోర్ బాబు దొండపాటి దుర్గా మల్లేశ్వర రావు సురవరపు నాగరాజు ఆకునూరు మాణిక్యం రాయవరపు గణపతి నాయి ఏడవకల రవిబాబు పేకెట్ సత్యనారాయణ పసుపులేటి వెంకట్రావు ద్రాక్షారపు కిషోర్ యామర్తి సత్యనారాయణ సుందరపల్లి శివ కొయ్యపు నరేంద్ర మార్కెల్ నాగరాజు దొడ్డి చింతల రాజేష్ గండికోట శ్రీనివాస్ పేకేటి శ్రీనివాసరావు ముచ్చుపల్లి దుర్గాప్రసాద్ ముచుపల్లి శ్రీనివాసరావు పొట్నూరి జగన్మోహన్రావు కోడూరి శ్రీనివాస్ సిరిపల్లి మోహన దుర్గారావు రైతు భరోసా కేంద్రం ఛైర్మన్ చాగంటిపాడు చంద్రశేఖర్ తదితర నాయకులు మరియు పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు

# పోయిన చోటే వెతుక్కునే పనిలో కాంగ్రెస్

విజయవాడ, జనవరి 25, ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో పూర్తిగా జీరో స్థాయికి వెళ్లిపోయిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు బలపడటానికి ఓ అవకాశం షర్మిల రూపంలో లభించింది. వైఎస్ కుటుంబంలో వచ్చిన విబేధాలతో తెలంగాణలో షర్మిల సక్సెస్ అవకపోవడమో కారణం ఏదైనా.. వైఎస్ కుమార్తె రూపంలో మరోసారి కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకు రావడానికి ఓ ప్రయత్నం అయితే ప్రారంభమయింది. ఫలితాలు ఎలా ఉంటాయన్న విషయం పక్కన పెడితే.. ముందు షర్మిల పనితీరులో అంచనాలను అందుకోగలరా అన్న సంశయం చాలా మందిలో ఉంది. యూపీఏ ప్రభుత్వానికి పెద్ద అండగా ఉన్నది కూడా ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ ఎంపీల బలమే. రాష్ట్ర విభజన, వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకుని ఆ పార్టీ శ్రేణులను తనవైపు ఆకర్షించడంలో సఫలీకృతమయ్యారు. కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వం లేకపోవడంతో బలపడటం సాధ్యం కాలేదు. మధ్యలో కిరణ్ కుమార్ రెడ్డి పార్టీలో చేరిన ఆయన అసలు పార్టీ కార్యకలాపాల్లో పాలు పంచుకోలేదు. తర్వాత ఆయన కూడా బీజేపీలో చేరిపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని పునర్వైభవం దిశగా నడిపించడానికి కాంగ్రెస్ హైకమాండ్ చేస్తున్న



ప్రయత్నాలు ఏపీ రాజకీయాలను మరింత ఆసక్తికరంగా మారుస్తున్నాయి. విభజన అనంతరం అధికార వైసీపీ, ప్రతి పక్ష టీడీపీ పార్టీల పాలనను చూసిన ఏపీ ప్రజలు ఆ రెండు పార్టీలు అందించిన పాలనపై అసంతృప్తితో ఉన్నారనే భావనతో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నట్టు కనిపిస్తున్నది. ఏపీలో కాంగ్రెస్ తిరిగి పుంజుకునేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్ షర్మిలకు బాధ్యతలు అప్పగించింది. ఒక్కసారి జనం కాంగ్రెస్ వైపు ఆలోచన చేస్తే ఆ పార్టీ ఓటు బ్యాంకు అనూహ్యంగా పెరిగే అవకాశముందని ఆ పార్టీ నాయకత్వం ఆశతో ఉంది. ఇందుకోసం పార్టీ నాయకత్వాన్ని సంసిద్ధం చేసే వ్యూహాలకు కాంగ్రెస్ హైకమాండ్ పదును పెడుతున్నది. ఏపీలో రెండు ప్రాంతీయ పార్టీలు టీడీపీ, వైసీపీలకు అధికారం ఇచ్చినా విభజన హామీలను, ప్రత్యేక హోదాను సాధించడంలో విఫలమయ్యాయి. బిజేపీ పదేళ్లలో ఏనాడూ ప్రత్యేక హోదా పట్టించుకోలేదు. ఇప్పుడు అదే అంశాన్ని కాంగ్రెస్ తన పునరాగమనానికి ఆయుధంగా చేసుకునే అవకాశం ఉంది. మరోసారి ప్రత్యేక హోదా నినాదంతో ఏపీలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రయత్నించాలని కాంగ్రెస్ యోచిస్తున్నది ఉమ్మడి రాష్ట్ర పాలన కాలంలో కాంగ్రెస్ ఏపీ అభివృద్ధికి చేసింది చెప్పుకోవడానికి చాలనే ఉండగా.. పదేళ్ల అధికారంలో ఉన్న టీడీపీ, వైసీపీ ఏం చేశాయని ప్రశ్నిస్తూ ఎదురు దాడి సాగించే అవకాశముంది. అలాగే ఏపీకి విభజనతో తాము చేసిన నష్టం కంటే పదేళ్ల పాలనలో టీడీపీ, వైసీపీ, బీజేపీ చేసిన నష్టమే ఎక్కువనే ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే యోచనలో నాయకత్వం ఉన్నట్టు తెలుస్తున్నది. చెల్లాచెదురైన నాయకత్వం, క్యాడర్‌ను తిరిగి సమీకరించి, ఎన్నికల సంగ్రామంలో ముందుకు నడిపించే జనాకర్షక నాయకత్వం కోసం ఏపీ కాంగ్రెస్ ఎదురు చూస్తున్నది. షర్మిల ఇప్పుడు వైసీపీ అధినేత, తన అన్న వైఎస్ జగన్‌ను, అనుభవజ్ఞుడైన చంద్ర బాబు నాయుడు సారథ్యంలోని టీడీపీని ఆమె ఢీకొనాల్సి ఉంటుంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ సారథ్యం చేపడితే వైసీపీలోని పాత కాంగ్రెస్ వాదులు, జగన్ పోకడతో విసుగెత్తిన వారు అంతా తిరిగి కాంగ్రెస్‌లోకి వస్తారని కాంగ్రెస్ అధినాయకత్వం ఆశిస్తున్నది. అంతేగాక టీడీపీ, వైసీపీ పట్ల అసంతృప్తిగా ఉన్న నేతలు, ఓటర్లు కాంగ్రెస్ వైపు మళ్లుతారని అంచనా వేస్తున్నది. టీడీపీ, వైసీపీలో టికెట్లు దక్కని నేతలే రేపు కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలోకి దిగినా ఆశ్చర్యం చెందాల్సిన అవసరం లేదంటున్నారు. ఇప్పటికిప్పుడు ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రాకపోయినా కనీసం 15 శాతం ఓటు బ్యాంకు పెరిగిన ఎంపీ ఎన్నికల్లో కొన్ని సీట్లు సాధించవచ్చని కాంగ్రెస్ హైకమాండ్ నమ్ముతుంది. కేంద్రంలో అధికార సాధన నేపథ్యంలో దక్షిణాదిలో ఏపీ రాష్ట్రం తమకు కీలకమని కాంగ్రెస్ విశ్వసిస్తున్నది. అందుకే ఏపీలో కొన్ని ఎంపీ స్థానాలనైనా గెలువాలనుకుంటుంది. ఇందుకు సొంతంగా జనాదరణ సాధించడంతో పాటు పొత్తుల ఎత్తులను కూడా అనుసరించేందుకు పావులు కదుపుతున్నది. ముఖ్యంగా విభజన చట్టం గడువు ముగిసిపోతుండటం.. తాము వస్తేనే విభజన హామీలు, ప్రత్యేక హోదా అమలవుతుందని చెప్పడం ద్వారా ప్రజల్లో తిరిగి పట్టు సాధించాలనేది కాంగ్రెస్ ప్రయత్నంగా కనిపిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ కంటే ఏపీలోనే కాంగ్రెస్ బలంగా ఉండేది. ఒక్కసారి కాంగ్రెస్ నాయకత్వంపై జనంలో నమ్మకం కల్గిస్తే చాలని ఓటు బ్యాంక్ పెరుగుతుందని నమ్మకంతో ఉన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల్లో టెన్షన్



వేములవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది లో టెన్షన్ నెలకొంది. అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు దాదాపు 30 మంది ఆలయ ఉద్యోగులపై ఏసీబీ నిఘా పెట్టినట్లు వార్తలు రావడంతో కలవరం మొదలయింది. ఎప్పుడు ఏం జరుగుతుందోనీ ఆలయ ఉద్యోగులు భయపడుతున్నారు. కొంతమంది ఉద్యోగులు ఇప్పటికే లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయారు. ఏఈఓ స్థాయి నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు వెటు పడే అవకాశం వుందని సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు.

## ముధోల్ లో ఏసీబీ తనిఖీలు

నిర్మల్ ప్రజాపాలన ప్రతినిధి :నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రమైన ముధోల్లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఏసీబీ అధికారులు తనఖీలు నిర్వహించారు. గురుకుల కళాశాలలో కొనుగోలు చేసిన ఫర్నిచర్, సరుకులు ,విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకున్నారు. అదేవిధంగా సరుకుల వివరాలను, అధ్యాపకుల హాజరు పట్టికను పరిశీలించి వివరాలను అడిగిన తెలుసుకున్నారు. ఇటీవలే ఉమ్మడి జిల్లాలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తూ అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తున్నారు. ఏసీబీ అధికారుల దాడులతో నియోజకవర్గ వ్యాప్తంగా కలకలం రేపింది. వివరాలను నమోదు చేసుకొని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఏసిబి డిఎస్పి రమణమూర్తి మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారుల సమాచారం తమకు అందించాలని సూచించారు అవినీతిని అరికట్టడానికి తమ వంతుగా ప్రయత్నిస్తామన్నారు. తనిఖీల్లో సిఐలు సునీల్ గౌడ్, జాన్ రెడ్డి, సిబ్బంది, తనిఖీల్లో పాల్గొన్నారు.

# రోజాకు చుక్కలేనా..?

తిరుపతి, జనవరి 25, ప్రజాపాలన ప్రతినిధి :మంత్రి ఆర్కే రోజాకు ఈసారి ఎన్నికల్లో టిక్కెట్ దక్కే అవకాశాలు కన్పించడం లేదు. నగరి నియోజకవర్గం నుంచి రోజాను తప్పించే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. వైసీపీ హైకమాండ్ త్వరలోనే ఈ నిర్ణయాన్ని వెలువరించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే రోజాను తప్పించి మరొక స్థానాన్ని కేటాయిస్తారా? లేదా పూర్తిగా పక్కన పెడతారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. రోజాకు టిక్కెట్ కేటాయించకపోవడం వెనక ఇద్దరు మంత్రులు కూడా ఉన్నారని చెబుతున్నారు. వారి ఒత్తిడితో పాటు నియోజక వర్గంలో నెలకొన్న అసంతృప్తి, సొంత క్యాడర్ నుంచి వినిపిస్తున్న ధిక్కార స్వరాలు ఆమెను టిక్కెట్ కు దూరం చేశాయని అంటున్నారు. ఆర్కే రోజా సినీ రంగం నుంచి రాజకీయ రంగంలోకి వచ్చారు. తొలుత తెలుగుదేశం పార్టీలో ఉన్న రోజా తెలుగు మహిళ అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్ గా టీడీపీలోనే ముద్ర పడింది. ఆ తర్వాత వైసీపీలో చేరారు. వైసీపీలో జగన్ నాయకత్వాన్ని ఆమె సమర్థిస్తూ వచ్చారు. 2004 ఎన్నికల్లో నగరి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసినా గెలవలేదు. 2009లో రోజాకు టీడీపీ టిక్కెట్ ఇవ్వలేదు. 2014 ఎన్నికల్లో వైసీపీ టిక్కెట్ ను తెచ్చుకున్న రోజా గెలుపొందారు. దీంతో తొలిసారి ఆర్కే రోజా అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాలేకపోయింది. మరోవైపు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీలో రోజా అప్పటి ప్రభుత్వం టీడీపీపై నిప్పులు చెరిగేవారు. అసెంబ్లీ సమావేశాల్లో వీరంగం చేసేవారు. దీంతో ఆర్కే రోజాను అప్పటి ప్రభుత్వం శాసనసభ నుంచి సస్పెండ్ చేసింది. అదే రోజాకు అనుకూలంగా మారింది. 2019 ఎన్నికల్లో తిరిగి వైసీపీ నుంచి పోటీ చేసి మరోసారి గెలిచారు. అయితే జగన్ తొలి మంత్రి వర్గంలో రోజాకు చోటు దక్కలేదు. ఆమెను ఏపీఐఐసీ ఛైర్మన్ గా జగన్ నియమించారు. అయితే రెండో విడత విస్తరణలో రోజాను టూరిజం శాఖ మంత్రిగా జగన్ బాధ్యతలను అప్పగించారు. అయితే నగరి నియోజకవర్గంలో రోజాకు వ్యతిరేకంగా వైసీపీలోనే కొందరు గ్రూపులు కట్టారు. వీరి వెనక మంత్రులు ఉన్నారని రోజాయే జగన్ వద్ద మొరపెట్టుకున్నారు. తాజాగా టిక్కెట్లు ఖరారు చేసే సమయంలో రోజాకు వ్యతిరేకంగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు వ్యతిరేకంగా గళం విప్పడం ప్రారంభించారు. రోజా సోదరుడు కుమారస్వామి తమ వద్ద పదవి ఇప్పిస్తారంటూ డబ్బులు తీసుకున్నారంటూ ఆరోపణలకు బహిరంగంగా దిగారు. దీని వెనక కూడా మంత్రులు ఉన్నారని రోజా అంటున్నారు. ఇటు నియోజకవర్గంలో క్యాడర్ నుంచి వినిపిస్తున్న వ్యతిరేకతతో పాటు, అటు బలమైన మంత్రి రోజాకు సీటు ఇవ్వవద్దని పట్టుపట్టడంతో రోజాకు ఈసారి టిక్కెట్ దక్కడం కష్టమేనని అంటున్నారు. మరి జగన్ చివరకు రోజాకు టిక్కెట్ ఇస్తారా? లేదా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే ఉంది.



## 112 ప్లస్ 63 అంటూ ప్రచారం

విజయవాడ, జనవరి 25, ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో త్వరలో జరగనున్న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమిగా బరిలోకి దిగుతున్నాయని తెలిసిందే. ఇదివరకే పలుమార్లు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ లు ఉమ్మడి మేనిఫెస్టో, సీట్ల పంపకాలపై భేటీ అయి చర్చలు జరిపారు. అయితే వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన సీట్ షేరింగ్ అప్ డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 112 స్థానాల్లో బరిలోకి దిగనుండగా, పొత్తులో ఉన్న జనసేన 63 స్థానాల్లో పోటీ చేయాలని ఇరు పార్టీల అధిష్టానాలు నిర్ణయం తీసుకున్నాయని ఓ ప్రకటన వెలువడింది. కానీ అందులో నిజం లేదని టీడీపీ అధిష్టానం స్పష్టం చేసింది. తెలుగుదేశం పార్టీకి సార్వత్రిక ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. ఈ ఎన్నికలే రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ప్రజల కోసం పోరాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పై ఈ నియంత ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది. అయినా మన నాయకుడు ఎంతో ధైర్యంతో ప్రజల కోసం పోరాడుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే టీడీపీ ధ్యేయం. ఈ క్రమంలో పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే జనసేన పార్టీతో పొత్తును ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం వ్యతిరేక ఓటు చీలకూడదన్న సదుద్దేశంతో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీ నాయకుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ప్రభుత్వ దుర్విధానాలపై నిరంతరం ప్రశ్నిస్తున్నారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలో జనసేన ఎంతో బలపడింది. కనుక పొత్తులో భాగంగా టీడీపీ 112 అసెంబ్లీ స్థానాలు, జనసేన 63 స్థానాల్లో బరిలోకి దిగాలని రెండు పార్టీల అధిష్టానాలు నిర్ణయం తీసుకున్నాయి. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఈ నిర్ణయాన్ని గౌరవిస్తారని ఆశిస్తున్నాం, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో తెలుగుదేశం గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచేద్దాం' అని టీడీపీ ఏపీ అధ్యక్షుడు కె అచ్చెన్నాయుడు విడుదల చేసినట్లుగా ఈ ప్రకటన విపరీతంగా చక్కర్లు కొడుతోంది.

# కాంగ్రెస్ దరఖాస్తు కోసం ఆహ్వానం

విశాఖపట్టణం, జనవరి 25, ప్రజాపాలన ప్రతినిధి : ఏపీ ఎన్నికలపై కాంగ్రెస్ దృష్టి పెట్టింది. ఎన్నికలకు ఇప్పటినుంచే సన్నద్ధమవుతోంది. అభ్యర్థుల ఖరారుపై కూడా ఏఐసీసీ దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే నేతల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ కూడా మొదలుపెట్టింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునేవారు విజయవాడలోని ఏపీ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించింది. పలువురు ఆశావాహులు రానున్న ఎన్నికల్లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏపీ వ్యవహారాల ఇంచార్జ్ మాణికం ఠాగూర్‌కు దరఖాస్తులు అందించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి మస్తాన్ వలీ, బద్వేల్ నియోజకవర్గం నుంచి కమలమ్మ, మడకశిర నియోజకవర్గం నుంచి సుధాకర్ దరఖాస్తు చేసుకున్నారు. అసెంబ్లీ స్థానాలతో పాటు లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కోసం కూడా కాంగ్రెస్ దరఖాస్తులు స్వీకరిస్తోంది. నేతలతో పాటు కార్యకర్తలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పార్టీ వర్గాలు వెల్లడించాయి. స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను స్క్రూటినీ చేసి అభ్యర్థుల ఎంపిక చేయనుంది. అభ్యర్థులను ఖరారు చేసిన తర్వాత జాబితాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనుంది. కాంగ్రెస్ ఎన్నికల కమిటీ జాబితాకు ఆమోదం తెలిపిన తర్వాత అభ్యర్థుల ప్రకటన ఉంటుంది. త్వరలోనే ఏపీలో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ పర్యటించనున్నట్లు మాణికం ఠాగూర్ స్పష్టం చేశారు. భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి పనిచేసేందుకు కాంగ్రెస్ రెడీగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఏపీలో వైఎస్ షర్మిల ఎంట్రీ తర్వాత కాంగ్రెస్ బలం పుంజుకునే ప్రయత్నాలు చేస్తోంది. వైసీపీ నుంచి బయటకొచ్చిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. షర్మిల రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ కాంగ్రెస్‌ను బలోపేతం చేసే చర్యలు చేపట్టారు. రోజుకో జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇతర పార్టీల్లో అసంతృప్తి నేతలను కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా షర్మిల ఆహ్వానిస్తున్నారు. అలాగే జగన్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. దీంతో గత కొద్ది రోజులుగా ఏపీ రాజకీయాల్లో షర్మిల సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారారు. జగన్‌పై షర్మిల చేసే విమర్శలు మీడియాలో హైలెట్ అవుతున్నాయిఅయితే వచ్చే ఎన్నికల్లో షర్మిల ఎక్కడి నుంచి పోటీ చేస్తారనేది ఇంకా క్లారిటీ రాలేదు. లోక్‌సభకు పోటీ చేస్తారా? లేదా అసెంబ్లీకి పోటీ చేస్తారా? అనేది స్పష్టత లేదు. కడప ఎంపీగా షర్మిల పోటీ చేస్తారనే వార్తలొచ్చాయి. కానీ దీనిపై షర్మిల ఇప్పటివరకు స్పందించలేదు. లోక్‌సభకు షర్మిల పోటీ చేసే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. కడప అంటేనే వైఎస్ ఫ్యామిలీకి కంచుకోట. ఎన్నో ఏళ్లుగా కడప రాజకీయాల్లో వైఎస్ ఫ్యామిలీ హవానే నడుస్తోంది. దీంతో పోటీ చేయడానికి కడప జిల్లానే షర్మిల ఎంచుకునే అవకాశముందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇక ఇతర పార్టీలలో సీటు దక్కని చాలామంది నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నారు. వారికి కూడా కాంగ్రెస్ టికెట్లు కేటాయించనుంది. ఏపీలో కాంగ్రెస్ చతికిలపడటంతో చాలామంది నేతలు వైసీపీకి వెళ్లారు. ఇప్పుడు షర్మిల ఏపీపీసీసీ బాధ్యతలు చేపట్టడంతో వైసీపీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు జరగనున్నాయి.

# చేరికలు వాయిదా...

విజయవాడ, జనవరి 25, ప్రజాపాలన ప్రతినిధి : వైసీపీ ఎమ్మెల్యేలు వేరే పార్టీలో చేరడానికి వెనుకంజ వేస్తున్నారు. టీడీపీ, జనసేనలో చేరాలనుకుంటున్న ఎమ్మెల్యేలు పునరాలోచనలో పడ్డారు. అందుకు కారణం అనర్హత వేటు పడుతుందని భయపడటమే. రాజ్యసభ ఎన్నికలు ముగిసిన తర్వాతనే వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్లే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే కొందరు టిక్కెట్ రాని ఎమ్మెల్యేలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. కొందరు వేరే పార్టీలో చేరారు. మరికొందరు పార్టీలో చేరేందుకు ముహూర్తం కోసం వేచి చూస్తున్నారు. ఈలోపు గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆమోదించడంతో పాటు కొందరి ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడానికి సిద్ధమవుతున్నారన్న ప్రచారంతో వెనక్కుతగ్గుతున్నారు. చూడండి మరి పార్థసారథి చేరిక... పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యే పార్థసారథి పార్టీకి రాజీనామా అధికారికంగా చేయలేదు కానీ, ఆయన ఎప్పటి నుంచో పార్టీకి దూరంగా ఉంటున్నారు. టీడీపీ నేతలతో టచ్ లోకి వెళ్లారు. వాస్తవానికి ఇప్పటికే పార్థసారధి టీడీపీలో చేరాల్సి ఉంది. ముహూర్తం కూడా నిర్ణయించుకున్నారు. అయితే టీడీపీలో చేరితే రాజ్యసభ ఎన్నికలలో ఓటు వేయకుండా అనర్హత వేటు పడుతుందని ఆయన భావించి చేరికను వాయిదా వేసుకున్నారని చెబుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా రాజ్యసభ ఎన్నికల తర్వాత చేరవచ్చని, అప్పటి వరకూ ఆగాలని పార్థసారధికి సూచించనట్లు సమాచారం. అందుకే పార్థసారధి టీడీపీలో చేరిక వాయిదా పడిందని అంటున్నారు. పార్థసారధితో పాటు తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి, చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా కూడా పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. వీరు కూడా టీడీపీలో చేరుతారని ప్రచారం జరుగుతుంది. టిక్కెట్ దక్కని మరికొందరు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా టీడీపీ, జనసేనలో చేరాలని రెడీ అవుతున్న తరుణంలో అనర్హత వేటు పడుతుందని భావించి వెనక్కు తగ్గినట్లు ప్రచారం జరుగుతుంది. రాజ్యసభ ఎన్నికల పోలింగ్ పూర్తయ్యే వరకూ చేరికను వాయిదా వేసుకుంటున్నారు. అందుకే ఇప్పట్లో జనసేన, టీడీపీల్లో వైసీపీ నేతల చేరికలు ఉండవని చెబుతున్నారు. అయినా వైసీపీ నాయకత్వం మాత్రం ఏదో సాకు చూపి వారిపై స్పీకర్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని చూస్తుంది. మొత్తం మీద పెద్దల సభ పదవుల గేమ్ లో ఎవరిది పై చేయి అవుతుందన్నది మాత్రం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# పుష్ప తర్వాత సుక్కు ప్లాన్ అదేనా..?

దర్శకుడిగా సుకుమార్ సత్తా ఏంటన్నది పుష్ప సినిమాకు ముందు వేరేలా ఉంది. ఎప్పుడైతే పుష్ప 1 రిలీజైందో పాన్ ఇండియా లెవెల్ లో డైరెక్టర్ గా సుకుమార్ రేంజ్ ఏంటన్నది ప్రూవ్ అయ్యింది. అల్లు అర్జున్ తో పుష్ప ది రైజ్ సినిమాతో సుకుమార్ క్రియేటివ్ టాలెంట్ బీ టౌన్ ఆడియన్స్ కి బాగా ఎక్కేసింది. ఈ సినిమా నేషనల్ వైడ్ గా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా సీక్వెల్ గా పుష్ప 2 కూడా భారీ అంచనాలతో వస్తుంది. పుష్ప 2 సెట్స్ మీద ఉండగానే నేషనల్ లెవెల్ లో సినిమాపై సూపర్ బజ్ ఏర్పడింది. ఇక రిలీజైన ఫస్ట్ గ్లింప్స్ అయితే వావ్ అనిపించింది. పుష్ప 2 ఈ ఇయర్ ఆగష్టు 15న రిలీజ్ లాక్ చేశారు. అయితే ఈ సినిమా తర్వాత సుకుమార్ ప్లాన్ ఏంటన్నది తెలియట్లేదు. పుష్ప కు ముందు అసలైతే విజయ్ దేవరకొండతో సినిమా అనౌన్స్ చేశారు. కానీ విజయ్ వరుస సినిమాల కమిట్మెంట్ వల్ల ఆ కాంబో సినిమా ఇప్పుడైతే వచ్చే అవకాశం లేదని తెలుస్తుంది. సుకుమార్ తో సినిమా అంటే స్టార్స్ లేదని చెప్పే ఛాన్స్ లేదు. పుష్ప తర్వాత సుకుమార్ చేసే సినిమాపై పాన్ ఇండియా క్రేజ్ ఉంటుంది. సో ఏ హీరోకి కథ చెప్పినా కాదనే అవకాశం లేదు. అయితే స్టార్స్ అంతా కూడా వారి సినిమాలతో బిజీగా ఉన్నారు. మహేష్, ప్రభాస్ లాంటి హీరోలైతే మరో 3, 4 ఏళ్ల దాకా దొరకడం కష్టం. అల్లు అర్జున్ కూడా మూడు సినిమాలు లైన్ లో పెట్టాడు. ఎన్.టి.ఆర్ కూడా దేవర, వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమా అంటూ చాలా క్యూ ఉంది. ఇక ఎటొచ్చి రాం చరణ్ మాత్రమే గేమ్ చేంజర్ తర్వాత బుచ్చి బాబు సినిమా ఒక్కటే ఓకే చేశాడు. పుష్ప తర్వాత రాం చరణ్ మాత్రమే సుకుమార్ తో సినిమా చేసే అవకాశం కనిపిస్తుంది. అయితే గేమ్ చేంజర్ తర్వాత బుచ్చి బాబుతో సినిమా చేస్తున్నాడు చరణ్. సో చరణ్ తోనే చేయాలంటే మాత్రం ఆ సినిమా అయ్యేదాకా వెయిట్ చేయక తప్పదు.

ఒకవేళ అలా కాదంటే పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాల్సి ఉంటుంది. పవన్ కూడా ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్, హరి హర వీరమల్లు సినిమాలు చేస్తున్నాడు. అవి పూర్తైతే కానీ కొత్త సినిమా చేసే అవకాశం లేదు.






## వైట్ అండ్ వైట్‌లో లవ్ లీ బ్యూటీ

టాకీస్ : లవ్ లీ సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైన కన్నడ బ్యూటీ.. శాన్వి శ్రీవత్సవ. ఈ మూవీలో ట్రెడిషనల్ గాళ్ గా కనిపించిన ఈ అమ్మడు.. తొలి ప్రయత్నంలోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత విష్ణు సరసన ఆర్జీవీ డైరెక్షన్ లో ఎటాక్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఆ సినిమా ఆశించిన విజయం సాధించకపోవడంతో.. పూర్తిగా కన్నడ పరిశ్రమకే శాన్వి పరిమితమైంది. బాలకృష్ణ హీరోగా వచ్చిన శ్రీమన్నారాయణ సినిమాలోనూ ఈమె నటించింది. ఇక ఇన్ స్టాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ.. నిరంతరం ఫోటోషూట్లు చేస్తూ ఫాలోవర్స్‌తో పంచుకుంటుంది. చిట్టి పొట్టి నిక్కర్లు, బికినీలతో అదిరిపోయే ఫోజులిస్తుంది. ఇన్ స్టాలో లక్షలాదిగా ఫాలోవర్స్ ఉన్న ఈ బ్యూటీ.. లేటెస్ట్ ఫోటోషూట్ తో మరోసారి అదరగొట్టింది. వైట్ అండ్ వైట్ డిజైనర్ లుక్ లో మెరిసిపోతూ.. కిర్రాక్ లుక్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. రీసెంట్ గా ఈమె నటించిన బ్యాంగ్ సినిమా.. గత ఏడాది ఆగస్టులో విడుదలై మిక్స్డ్ టాక్ సంపాదించుకుంది. మహావీర్యార్ చిత్రంతో మలయాళంలో శాన్వి అడుగుపెట్టింది . వెబ్ సిరీస్ లోనూ నటించేందుకు ఈ బ్యూటీ సిద్ధమైందని సమాచారం.













## మెగా 157.. చిరు ప్లాన్ ఏంటి..?

మెగా 156 వ సినిమా వశిష్ట డైరెక్షన్ లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. విశ్వంభర అంటూ మెగాస్టార్ చిరంజీవి చాలా రోజుల తర్వాత ఒక భారీ సినిమాకు శ్రీకారం చుట్టారు. బింబిసార తర్వాత వశిష్ట చేస్తున్న ఈ విజువల్ వండర్ సినిమాపై మెగా ఫ్యాన్స్ అంతా కూడా సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. ఇక ఈ సినిమా తర్వాత మెగా 157 వ సినిమా ఏమై ఉంటుందని మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. అసలైతే మెగా 156 సినిమాగా కళ్యాణ్ కృష్ణ డైరెక్షన్ లో చేయాలని అనుకున్నారు. కానీ ఎందుకో అది కార్యరూపం దాల్చలేదు. మెగా 156 కళ్యాణ్ కృష్ణ సినిమా ప్లేస్ లో విశ్వంభర వచ్చి ంది. మరోపక్క యువ దర్శకుడు వెంకీ కుడుముల తో కూడా చిరు సినిమా చేయాలని అనుకున్నారు. ఫస్ట్ హాఫ్ అంతా ఓకే కానీ సెకండ్ హాఫ్ విషయంలో చిరంజీవి అసంతృప్తిగా ఉండటం వల్ల ఆ సినిమా కూడా పట్టాలెక్కలేదు. చిరు సినిమా చేతిదాకా వచ్చి జస్ట్ మిస్ అయ్యి ందని వెంకీ కుడుముల చాలా అప్సెట్ అయ్యాడు. ఇక ఒరిజినల్ కథలను పక్కన పెట్టి రీమేక్ లకు ఓటేసిన చిరుకి ఆ సినిమా ఫలితాలు పెద్ద షాక్ ఇచ్చయి. అందుకే ఇక మీదట వాటి జోలికి వెళ్లకూడదని ఫిక్స్ అయ్యాడు మెగాస్టార్. రీమేక్ లతో పని అవ్వదని డిసైడ్ అయిన చిరు యువ దర్శకులతో పని చేయాలని అనుకుంటున్నారు.







Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.